# తానా పత్రిక

**Telugu Association of North America**

❖ Volume - 30 ❖ Issue - 4 ❖ February 2023

శంకరాభరణం

సప్తపది



స్వర్ణకమలం

సాగరసంగమం

# We congratulate

# TANA

**on it's**

**Successful completion of**

# 22nd National Conference

A real estate investment firm that prides itself on expanding your investment portfolio while standing firm on our commitment to grow with you.



ilan™

*Chowdary 'Charlie' Yalamanchili, President*

www.ilaninvestments.com • charlie.yalamanchili@ilaninvestments.com

(281) 444-1585 Phone • (832) 415-0333 Fax

4420 Cypress Creek Parkway • Houston, TX 77068

EQUAL HOUSING OPPORTUNITY

Volume-30 Issue-4

February 2023


*


*Editor*

**Sai Brahmanandam Gorti**

gorthib@gmail.com

*Associate Editor*

**Naveen Vasireddy** (India)

kathanaveen@gmail.com


*

The opinions expressed in TANA Patrika belong to the individual authors and do not necessarily reflect those of TANA or the Editorial Board.



# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

**A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID - 36-3060732**

**26233 Taft RD, Novi, MI 48374**

# ఉత్తర అమెరికా తెలుగు సంఘము

*Our Mission*

**"To identify and address social, cultural and educational needs of North American Telugu Community in particular and Telugu people in general"**


*President*
**Anjaiah Chowdary Lavu**
(770) 235-2709; president@tana.org

*Executive Vice President*
**Niranjan Srungavarapu**
(248) 342-6872; evp@tana.org

*Immediate Past President*
**Jayasekhar Talluri**
(631) 523-1999; jaytalluri@yahoo.com

*Secretary*
**Sateesh Vemuri**
(925) 989-4536; secretary@tana.org

*Treasurer*
**Ashok Babu Kolla**
(270) 293-0003; treasurer@tana.org

*Joint Secretary*
**Murali Talluri**
(216) 255-7066; mthalluri@gmail.com

*Joint Treasurer*
**Bharath Maddineni**
(678) 772-1681; bmaddine@gmail.com

*Community Services Coordinator*
**Venkata (Raja) Kasukurthi**
(201) 270-8648; vkasukurthi@gmail.com

*Cultural Services Coordinator*
**Sirisha Tunuguntla**
(904) 294-5655; siri.usa15@gmail.com

*Women Services Coordinator*
**Uma Katiki**

*International Coordinator*
**Venkata Hiteshwar Vadlamudi**
hiteshvadlamudi@gmail.com

*Sports Coordinator*
**Shashank Yarlagadda**
6013450543; yshashi8@gmail.com

*Councilor-at-large*
**Lokesh Naidu Konidala**
(972) 853-7462; lokeshnaidu2000@gmail.com

*Chairman, Board of Directors*
**Dr. Hanumaiah Bandla**
(248) 788-9522

*Chairman, Foundation*
**Venkataramana Yarlagadda**
(601) 212-3298

*Regional Coordinators*
**Nagamalleswara Panchumarthi**
Appalachian
**Srinivas Vuyyuru**
Capital
**Sateesh Kommana**
DFW
**Sunil Koganti**
Mid-Atlantic
**Hanumantha Cherukuri**
Midwest
**Pradeep Kumar Gaddam**
New England
**Vamsi Vasireddy**
New Jersey
**Dilipkumar Musunuru**
New York; 5167387994
**Srinivas Gogineni**
North
**Sai Bollineni**
North Central
**Padma Bhogavalli**
North West
**Ram Thota**
Northern CA; (408) 393-6782
**Ravi Vadlamudi**
Ohio Valley
**Sarit Kommineni**
Rocky Mountains
**Kishore Yarlagadda**
South Central
**Venkata Ramana Meesala**
South East
**Ratna Gummadi**
South West; (713) 876-7919
**Prathap Cherukuri**
Southern CA




ముఖచిత్రం
కళాతపస్వి కె. విశ్వనాథ్




విద్యార్థులకు లాప్‌టాప్‌లు
14

Wheelchair Cricket Cup
18



నివాళి
వాణీ జయరామ్
28



నివాళి
కళాతపస్వి కె. విశ్వనాథ్
24





వంశీ-ఏవో కొన్ని గుర్తుకొస్తున్నాయి
ఆలాపన - 2
40


# ఇంకా...


Editorial ... 05
TANA President's Message ... 06
TANA Executive Committee ... 08
TANA Regional Coordinators ... 09
TANA Board of Directors ... 10
TANA Foundation ... 11
TANA Foundation Donation Form ... 12
తానా ఆదరణ: విద్యార్థినులకు సైకిళ్లు ... 15
మిడ్ ఒహియో ఫుడ్ బ్యాంక్‌లో సేవలు ... 20
తానా-మంచి పుస్తకం పిల్లల కథల పోటీ ప్రకటన ... 22

తానా నవలల పోటీ-2023 ప్రకటన ... 23
కథ
బంతి
- భమిడిపాటి జగన్నాథరావు ... 34
కథ
అనువాద కథ
- మెడికో శ్యామ్ ... 50
చంద్రబోస్...
నేడు తెలుగు పాటకి బాస్
- శ్రీ అట్లూరి & జలపతి ... 52



# సంపాదకీయం

తానాపత్రిక పాఠకులకీ, సభ్యులకీ, అందరికీ శుభాకాంక్షలు!

చూస్తూండగా ఫిబ్రవరి నెల కూడా అయిపోవొచ్చింది.

ఈమధ్యనే సినిమా నటులు కృష్ణ, తరువాత జమున మనకి దూరం అయ్యారు అనుకుని తేరుకునే లోపల మరో ఇద్దరు సినిమా దిగ్గజాలు తనువు చాలించారు.

ఒకరు- ఎన్నో గొప్ప సినిమాలు అందించినవారూ, తెలుగు సినిమాని యావత్తు భారతదేశం గుర్తుంచుకునేలా చేసిన కె.విశ్వనాథ్ అయితే, మరొకరు ఆయన సినిమాల ద్వారానే భారత ప్రభుత్వం తరపున ఉత్తమగాయని అవార్డు అందుకున్న వాణీ జయరామ్.

తనదైన ఒక బాణీలో సంగీత సాహిత్యాలకి పెద్ద పీట వేసిన విశ్వనాథ్ ఎన్నో గొప్ప చిత్రాలు అందించారు. శంకరాభరణం, సాగర సంగమం, స్వాతిముత్యం ఏ సినిమాకవే సాటి. అలాంటి దర్శకుణ్ణి కోల్పోవడం బాధాకరమైన విషయం.

ఇటీవలే భారత ప్రభుత్వం ప్రకటించిన పద్మభూషణ్ అవార్డు అందుకోకుండానే వాణీ జయరామ్ వెళ్లిపోయారు. శాస్త్రీయ సంగీతం పాటలు శృతి సుద్దంగా పాడి అందర్నీ మెప్పించిన గాయనీమణి వాణీ జయరామ్.

వీరు లేని లోటు కనిపిస్తూనే ఉంటుంది. వారి ఆత్మకి శాంతి చేకూరాలని ప్రార్థిద్దాం.

*

రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మొదలుపెట్టి ఏడాదయ్యింది. శీతాకాలం పేరున తీవ్రత తగ్గినా రాబోయే నెలల్లో పెరిగే అవకాశాలైతే ఉన్నాయి. యుద్ధం ఆగాలని యావత్తు ప్రపంచమూ ఎదురుచూస్తోంది. ఇది ఎవరూ తేల్చలేని సమస్య.

ఒక పక్క యుద్ధం, మరో పక్క టర్కీలో భూకంపాలు. సాంకేతికత ఎంత పెరిగినా ప్రాణ నష్టం కాకుండా విపత్తులు ముగియడంలేదు.

ఈ సంచికలో కె. విశ్వనాథ్, వాణీ జయరామ్ గురించి వారి స్మృతిలో ప్రత్యేక వ్యాసాలు ప్రచురిస్తున్నాము.

ఎప్పటిలాగే మీ అభిప్రాయాలు, సూచనలూ తెలియజేయండి.

అభినందనలతో...

సాయి బ్రహ్మానందం



**ANJAIAH CHOWDARY LAVU**
*President - 2021-23*

తానాపత్రిక పాఠకులకీ, తానా సభ్యులకీ, కార్యకర్తలకీ, అందరికీ శుభాకాంక్షలు!

రెండేళ్లకోసారి జరిపే తానా మహాసభలు జూలై 7-9 తేదీలలో ఫిలడెల్ఫియాలో జరపాలని తానా కార్యవర్గం నిర్ణయించింది.

ఈ నెలలో **Fundraising Kick-off** సమావేశాలు కూడా నిర్వ హించాము. తానా మహాసభలకి విచ్చేసి విజయవంతం చెయ్యాలని ప్రతీ ఒక్కరినీ కోరుతున్నాను.

ఎన్నో గొప్ప సినిమాలు తీసి తెలుగుజాతి ఖ్యాతిని నలుదిశలా చాటిచెప్పిన ప్రముఖ దర్శకుడు కె. విశ్వనాథ్ పరమపదించారన్న వార్త తెలుగు వారందరిని కలచి వేసింది. కె. విశ్వనాథ్‌గారికి 2011వ సంవత్సరంలో తానా జీవన సాఫల్య పురస్కారం అందజేసింది. తన సినిమాల ద్వారా మన భాషనీ, సంస్కృతినీ ప్రత్యేకంగా చూపిస్తూ జనరంజక చిత్రాలు తీయడంలో ఆయనకి ఆయనే సాటి. ఇప్పటికీ ఆయన తీసిన సినిమాలు ఒక్కొక్కటీ ఒక ఆణిముత్యం. ఆయన లేని లోటు తీరనిది.

విశ్వనాథ్ స్మృతి చిహ్నాలు ఇంకా చెరగకుండానే ప్రముఖ గాయని పద్మభూషణ్ వాణీ జయరామ్ కూడా శలవు తీసుకోవడం అత్యంత బాధాకరం.

## President's Message

శ్రీ విశ్వనాథ్, శ్రీమతి వాణీ జయరామ్‌ల మృతికి తానా సంస్థ సంతాపం తెలియచేస్తోంది. వారిరువురికీ కైవల్య ప్రాప్తి అందాలని ప్రార్థిద్దాం.

తానా ప్రపంచ సాహిత్య వేదిక ద్వారా 'జ్ఞాన నేత్రాలు-తెలుగు దివ్వెలు' పేరున ఒక అద్భుతమైన సాహిత్య కార్యక్రమం విజయవంతంగా జరిగింది. అలాగే - తానా ఇంటర్నేషనల్ కార్టూన్ పోటీలు ఇండియాలో నిర్వహించి, బహుమతులు అందజేసాము.

అలాగే తానా సాంస్కృతిక సిరులు కార్యక్రమంలో 'పాడనా తెలుగు పాట' కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.

తానా 'మై వాయిస్ ఫర్ సీజన్' అనే ఒక రియాలిటీ షో కార్యక్రమం OTTలో చెయ్యడానికి శ్రీకారం చుట్టాము.

జులై నెలలో ఫిలడెల్ఫియా నగరంలో జరిగే 23వ తానా మహాసభల నిర్వహణకి వివిధ కమిటీలని నిర్ణయించాము. ఈ సభలు దిగ్విజయం చెయ్యడానికి రవి పొట్లూరి నిర్వహణలో ప్రణాళికలు చేస్తున్నారు.

క్రితం నెలలో తానా నిర్వహించిన వివిధ సహాయ కార్యక్రమాలూ, సాంస్కృతిక కార్యక్రమాల వివరాలు ఈ సంచికలో వున్నాయి.

మీరందరూ కుటుంబ సమేతంగా 23వ తానా మహా సభలకి విచ్చేసి దిగ్విజయం చెయ్యాలని మనసారా కోరుకుంటున్నాను.

మరలా వచ్చే నెలలో మరిన్ని విశేషాలతో కలుద్దాం.

మీ

**అంజయ్య చౌదరి లావు**

# TANA EXECUTIVE COMMITTEE - 2021-2023


**Anjaiah Chowdary Lavu**
*President*


**Niranjan Srungavarapu**
*Executive Vice President*


**Jayasekhar Talluri**
*Past President*


**Sateesh Kumar Vemuri**
*Secretary*


**Ashok Babu Kolla**
*Treasurer*


**Murali Talluri**
*Joint Secretary*


**Bharath Maddineni**
*Joint Treasurer*


**Venkata (Raja) Kasukurthi**
*Community Service Coordinator*


**Sirisha Tunuguntla**
*Cultural Service Coordinator*


**Uma Katiki**
*Women Services Coordinator*


**Lokesh Naidu Konidala**
*Councilor-at-Large*


**Venkata Hiteshwar Vadlamudi**
*International Coordinator*


**Shashank Yarlagadda**
*Sports Coordinator*


**Tagore Mallineni**
*Media Coordinator*


**Srinivas Kukatla**
*Event Coordinator*


**Srinivas Yalavarthy**
*Membership Benefits Coordinator*


**Suresh Kakarla**
*Team Square Chair*




**Venkataramana Yarlagadda**
*Ex-Officio Member*
*Chairman, TANA Foundation*

# REGIONAL COORDINATORS


**Nagamalleswara Panchumarthi**
*Appalachian*


**Srinivas Vuyyuru**
*Capital*


**Sateesh Kommana**
*DFW*


**Sunil Koganti**
*Mid-Atlantic*


**Hanumantha Cherukuri**
*Midwest*


**Pradeep Kumar Gaddam**
*New England*


**Vamsi Vasireddy**
*New Jersey*


**Dilipkumar Musunuru**
*New York*


**Srinivas Gogineni**
*North*


**Sai Bollineni**
*North Central*


**Padma Bhogavalli**
*North West*


**Ram Thota**
*Northern California*


**Ravichandra Vadlamudi**
*Ohio Valley*


**Sarit Kommineni**
*Rocky Mountains*


**Venkata Ramana Meesala**
*South East*


**Kishore Yarlagadda**
*South Central*


**Ratna Prasad Gummadi**
*South West*


**Prathap Cherukuri**
*Southern California*

# TANA BOARD OF DIRECTORS - 2021-2023



**Dr. Hanumaiah Bandla**
*Chairman*



**Dr. Nagendra Srinivas Kodali**
*Secretary*



**Lakshmi Devineni**
*Treasurer*



**Janardhan Nimmalapudi**
*Director (Non-Donor)*



**Srinivas Lavu**
*Director*



**Dr. Chowdary Jampala**
*Director*



**Murali Vennam**
*Director*



**Anjaiah Chowdary Lavu**
*Ex Officio Member*
*President, EC*



**Niranjan Srungavarapu**
*Ex Officio Member*
*Executive Vice President, EC*



**Jayasekhar Talluri**
*Ex Officio Member*
*Past President*



**Sateesh Kumar Vemuri**
*Ex-Officio Member*
*Secretary, EC*



**Ashok Babu Kolla**
*Ex-Officio Member*
*Treasurer, EC*



**Venkataramana Yarlagadda**
*Ex Officio Member*
*Chairman, TANA Foundation*



**Sasikanth Vallepalli**
*Ex Officio Member*
*Secretary, TANA Foundation*



**Srikanth Polavarapu**
*Ex-Officio Member*
*Treasurer, TANA Foundation*

# TANA FOUNDATION 2021-2023


Venkataramana Yarlagadda
*Chairman*


Sasikanth Vallepalli
*Secretary*


Srikanth Polavarapu
*Treasurer*


Ramakanth Koya
*Trustee*


Ravi Samineni
*Trustee*


Viswanath Nayunipati
*Trustee*


Suresh Puttagunta
*Trustee*


Srinivas Chand Gorrepati
*Trustee*


Kiran Gogineni
*Trustee - Non Donor*


Purushotham C Gude
*Trustee - Non Donor*


Vinay Maddineni
*Trustee - Non Donor*


Srinivas Oruganti
*Trustee - Non Donor*


Sumanth Ramsetti
*Trustee*


Vidyadhar Garapati
*Trustee - Donor*


Anjaiah Chowdary Lavu
*Ex-Officio Member*
*President*

# TANA FOUNDATION

*Division of Telugu Association of North America (TANA)*
*A not-for profit organization, Tax ID 36-3060732*

***To Donate or pledge please visit www.tana.org/donate or www.tanafoundation.org/donation or mail this form***

---

***We make a living by what we get; we make a life by what we give.***

## TANA FOUNDATION DONATION FORM

Name (First, Last): ______________________________________________________

Address: ______________________________________________________________

Email Address:________________________________ Phone:______________________

I would like to sponsor the following:

- Orphanages: US$__________
- Vaaradhi US$__________
- Scholarships ($250 each): US$__________
- Eye Camp ($600)
  (Requires filling the sponsorship form on the web): US$__________
- Cancer Camp ($1500 each): US$__________
- Cleft Lip Surgeries ($250 each): US$__________
- Libraries ($500 each): US$__________
- Other (Specify) ______________________ US$__________

Frequency (Check one) : ☐ One time ☐ Monthly ☐ Yearly

Check Number: ____________________ (Payable to TANA Foundation)

Credit Card Number: _____________________________________________________

Billing Address: _________________________________________________________

CV Code: ________________

*Please mail the completed form to:*

**TANA Foundation**

**Treasurer**

26233 Taft Road,
Novi, MI 48374.

***For any questions or comments, please send an email to jaytalluri@gmail.com***

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

TELUGU ASSOCIATION OF NORTH AMERICA



# TELEHEALTH PLATFORM

## BY BOARD CERTIFIED EXPERT DOCTORS

CONNECTING PATIENTS WITH DOCTORS ANYWHERE IN THE WORLD

**EVERY SUNDAY**

**9:00 AM to 11 AM EST || 7:30 PM to 9:30 PM IST**



### Services Available:

- Family Medicine
- Internal Medicine
- Cardiology
- Orthopedics
- Pediatrics
- Psychologist
- Critical Care / Neurocritical Care / Sleep Medicine



Register yourself and join the Zoom call to get advice from expert doctors from USA, UK, INDIA etc.

**Registration Link:**
**www.eglobaldoctors.com**

eGlobalDoctors
Care for better life



## ANJAIAH CHOWDARY LAVU, President

| | | |
|---|---|---|
| RAJA KASUKARTHI<br>Community Services Coordinator | BHARATH MADDINENI<br>Joint Treasurer | HITESH VADLAMUDI<br>International Coordinator |
| VENKAT MEESALA<br>SouthEast Regional Coordinator | SASHIDHAR JASTY<br>TANA Cares Chair | NAGESH DODDAKA<br>Visitor Insurance & Medical Services Chair |

# విద్యార్థులకు లాప్‌టాప్‌లు




రవి సామినేని (తానా ఫౌండేషన్ ట్రస్టీ) దాతగా, కళారాణి కాకర్ల చేతులమీదుగా కృష్ణా జిల్లా, కనుమూరుకి చెందిన విద్యార్థినికి; కర్నూల్ జిల్లా, శాంతినగర్‌కు చెందిన నిరుపేద విద్యార్థికి ల్యాప్ టాప్‌లు పంపిణీ చేయడం జరిగింది.






# విద్యార్థినులకు సైకిళ్లు

తానా బోర్డు డైరెక్టర్ శ్రీమతి. లక్ష్మీ దేవినేని ఆధ్వర్యంలో 8 ఫిబ్రవరి 2023న, మారుమూల ప్రాంతమైన నామాపురం ఉన్నత పాఠశాలలో 10 మంది బాలికలకు సుమారు లక్ష ఇరవై వేల రూపాయల సైకిళ్లు తానా బోర్డు డైరెక్టర్ లక్ష్మీ దేవినేని చేతుల మీదుగా పంపిణీ జరిగింది.



ఈ సందర్భంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు ఆదరణ రూపకర్త, తానా ఫౌండేషన్ ట్రస్టీ రవి సామినేనికి, తానా ఫౌండేషన్ చైర్మెన్ వెంకటరమణ యార్లగడ్డకు, దాతలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.



# TANA Differently Abled Wheelchair South India Cricket Cup

Another day, another record for our TANA and TANA Foundation.

We have conducted our TANA Differently Abled Wheelchair South India Cricket Cup in Vizag, AP from December 09-12, 2022. We own a history creation, we have created a new history in India by becoming the first ever organizer to host South India Wheelchair Cricket tourna-ment with all south states boards/teams of India.

I would like to recognize and thank our support system Andhra Pradesh Wheel-chair Cricket Association. Our collab has worked like a well oiled machine to make this mega cricket tournament a reality.

Words can't express our gratitude towards GITAM university for their undis-puted support throughout the tournament. All the players and supporting staff have been amazed by your hospitality and support throughout the tournament.

Huge thank you to our leadership for always standing tall behind all our record setting events. Thank you to our President Anjaiah Chowdary Lavu, Foundation Chairman Venkata Yarlagadda, Secretary Sateesh Vemuri for all your support. I also would like to thank our Foundation Trustee Ravi Samineni for labeling this event as the TANA AADHARNA Program.








Following are the states teams that have participated in our event -

Andhra Pradesh
Telangana
Tamil Nadu
Kerala
Karnataka

I would like to thank all our chief guests M. Sri Bharath, Anjaiah Chowdary Lavu, Venkata Yarlagadda, Sateesh Vemuri, Ravi Samineni, Uma Aramandla Katiki, Sunil








Pantra, Lakshmi Prasad Yarlagadda, Sridhar Jiyyani, Tammireddy Siva Shankara Rao, M.V. Siva Reddy, Boddepalli Raghu, Dr B Arundhati, Raman Suravarapu, Dinesh Vihar, Benjamin Samuel, Kiran Kumar Bhavisetty, P. Rukhamakara Rao and all of GITAM Staff.

The Main force behind this mammoth event are our kind hearted and generous donors. I would like to thank each and everyone who had supported this event and trusting your Shashank Yarlagadda! Special mention and thank you to our beloved Sivaram Yarlagadda for your generous donation. We have named our MVP (Man of the Serious) as 'Sivaram Yarlagadda MVP award' which was presented by Lakshmi Prasad Yarlagadda (Chairman of AP Hindi Academy)

Congratulation to our winners in our tournament-

Winners - Karnataka

Runnersup - Tamil Nadu

MVP (Sivaram Yarlagadda Award) - Sagar Gowda (Karnataka Team)

This special event has been blessed Chief Guests presence- Anjaiah Chowdary Lavu, Venkata Yarlagadda, Sateesh Vemuri, Ravi Samineni, Uma Aramandla Katiki, Sunil Pantra, M. Sri Bharath, Lakshmi Prasad Yarlagadda, Sridhar Jiyyani, Tammireddy









Siva Shankara Rao, MV Siva Reddy, Bodepalli Raghu, Boddeti Pramod Kumar, Raman Suravarapu, Samuel Benjamin, Rukhmakara Rao, Dinesh Vihar, Kona Yesu Babu, Krishna Kilaru, Muddu Krishna Kilaru and all of GITAM staff.

Next year is a new opportunity to create a record!!










# మిడ్ ఒహియో ఫుడ్ బ్యాంక్‌లో సేవలు

శివరాత్రి సందర్భంగా తానా కొలంబస్, ఓహియో యువతి యువకులు మిడ్ ఒహియో ఫుడ్ బ్యాంక్‌లో సేవలు అందజేసారు.

లోహిత్ బూరుగుపల్లి, కీర్తన్ ముద్దన, లోకేష్ గడుడాసు, వైష్ణవి లావేటి, వరుణ్ లావేటి, సాహితి సాదినేని, నిఖిల్ రావుల, రిషి సామినేని, శివ చావ, విజయ్ గడుడాసు, శంకర్ రావుల, వంశీ మద్దులూరి, వేణు చావ, రవి సామినేని ఈ సమాజసేవలో పాల్గొన్నారు.










ONE OF A KIND, WORLD-CLASS
VILLA PROJECT AT THE MOST EMERGING
LOCATION, KAPULUPPADA, VISAKHAPATNAM.
JUST 7 KMS FROM IT HUB
₹3.1 cr* onwards
Possession by April 2024
62 High-end villas
Villas ranging from 4,002 sq. ft. to 7,435 sq. ft.
11 Acres, 73% Green & open spaces
Tennis, Basket ball, Shuttle courts & Cricket pitch
32,000 sq. ft. clubhouse
Play areas & Outdoor fitness station
*T&C Apply
Scan the code to download our brochure
For more details contact
+91 96903 88888
Kapuluppada, Visakhapatnam
Contact@villaasam.com
Visit www.villaasam.com
VILLAASAM
BY
AUGMENTED REALTY

## తానా - మంచి పుస్తకం ఆధ్వర్యంలో

# పదేళ్ల లోపు పిల్లల కోసం
# తెలుగులో బొమ్మల కథల పుస్తకాలు - 2023

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (TANA) 23వ మహాసభలు 2023 జులై 7, 8, 9 తేదీలలో ఫిలడెల్ఫియా నగరంలో జరగబోతున్నాయి. ఈ సందర్భంగా తానా వివిధ సాహిత్య కార్యక్రమాలు చేపడుతోంది. అందులో భాగంగా బాలసాహిత్యాన్ని ప్రోత్సహించడం కోసం మంచి పుస్తకం (హైదరాబాద్) సంస్థతో కలిసి **పదేళ్ల లోపు పిల్లల కోసం తెలుగులో బొమ్మల కథల పుస్తకాలు - 2023** కి రచనలు ఆహ్వానిస్తోంది.

**పుస్తకం:** పుస్తకం (1/4 క్రౌన్ సైజు, 18×24 సెం.మీ.) ఇన్నర్ టైటిల్ ఇంప్రింట్ పేజీతో సహా 24 పేజీలు (పోట్రేట్ లేదా ల్యాండ్‌స్కేప్‌లో) ఉండాలి, అదనంగా కవర్ పేజీలు ఉంటాయి.

**కథాంశం:** ఒక్కొక్క పేజీలో 10-12 వాక్యాలకు మించి ఉండకూడదు. కథ చదవటానికి సరదాగా, హాయిగా ఉండాలి; తమాషాగా అనిపించాలి. తల్లిదండ్రులు లేదా అన్న, అక్క చిన్న పిల్లలకు చదివి వినిపించేలా కూడా పుస్తకం ఉండవచ్చు. నీతి కథలు, జానపద కథలు, జంతువుల కథలు కాకుండా సమకాలీన వాతావరణం, అంశాలతో కథ ఉండాలి. పిల్లలలో పుస్తకాలు చదివే అలవాటును పెంపొందించేలా పుస్తకం ఉండాలి.

రచనతో పాటు కథ తమ సొంతమని, ఇంతకు ముందు ఏ రూపంగానూ ప్రచురితం కాలేదన్న హామీ పత్రాన్ని జత చేయాలి. కలం పేరు ఉపయోగించే వాళ్లు అసలు పేరుతో హామీ పత్రాన్ని ఇవ్వాలి.

కథ, బొమ్మలు ఒకరే రాయ గీయవచ్చు. లేదా కథ రాసేవాళ్లు, బొమ్మ వేసేవాళ్లు ఒక బృందంగా పని చెయ్యవచ్చు. కథ మాత్రమే రాయగలిగి, బొమ్మలు వేసేవాళ్లు తెలియని వాళ్ల విషయంలో, ఆ కథ ఎంపికైతే బొమ్మలు వేయించే బాధ్యత మేం చేపడతాం.

**ప్రక్రియ:** ఇది 2 దశలలో ఉంటుంది :

**దశ-1:** కథ సారాంశం, నమూనా బొమ్మలు మాకు 2023 జనవరి 15 లోపల అందచెయ్యాలి. ఈ దశలో ఎంపికైన కథలు రెండవ దశలోకి వెళతాయి.

**దశ-2:** ఈ దశకి సుమారు 10 కథా అంశాలను ఎంపిక చేస్తాం. ఒక పుస్తకానికి కథ రాసిన వారికి, బొమ్మలు వేసిన వారికి పదిహేను వేల రూపాయల చొప్పున పారితోషికం ఇస్తాం. ఒకవేళ ఆశించిన స్థాయిలో రచనలు రాకపోతే 10 కంటే తక్కువ కథలను ఎంపిక చేస్తాం. 2023 మార్చి 31 లోపల బొమ్మలతో పూర్తి చేసి, ముద్రణకు సిద్ధంగా ఉన్న పుస్తకాన్ని అందచేయాలి. ఈ పుస్తకాలన్నింటినీ తానా - మంచి పుస్తకం కలిసి 2023 జులై నాటికి ప్రచురిస్తాము. కథ, బొమ్మలపై కాపీరైటు ఆయా రచయితలు, చిత్రకారులకే ఉంటాయి.

* నిర్వాహకుల నిర్ణయాలపై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలకు తావులేదు. వివాదాలన్నింటినీ మేరీల్యాండ్ న్యాయపరిధిలో పరిష్కరించుకోవాలి.

రచనలు పంపించవలసిన చిరునామా

**మంచి పుస్తకం, 12-13-439, వీధి నెం. 1, తార్నాక, సికింద్రాబాదు 500017.**

**Email: info@manchipustakam.in**

| | | | |
|---|---|---|---|
| **లావు అంజయ్య చౌదరి** | **కన్నెగంటి చంద్ర** | **జంపాల చౌదరి** | **కె. సురేష్** |
| తానా అధ్యక్షులు | తానా ప్రచురణల కమిటీ ఛైర్మన్ | కార్యక్రమ నిర్వాహకులు | మంచి పుస్తకం |

# తానా నవలల పోటీ - 2023

## ఉత్తమ నవలకు 2 లక్షల రూపాయల బహుమతి

ఉత్తర అమెరికా తెలుగు సంఘం – తానా (TANA) ప్రతి రెండేళ్లకు ఒకసారి నిర్వహించే నవలల పోటీని ఈ సంవత్సరం కూడా రెండు లక్షల రూపాయల బహుమతితో కొనసాగించాలని తానా కార్యవర్గం నిర్ణయించింది. 1997 నుంచి మధ్యలో కొంతకాలం విరామంతో తానా నవలల పోటీ నిర్వహిస్తోంది. 2017 నుంచి తానా తిరిగి నిర్వహించిన నవలల పోటీలో బహుమతికి ఎన్నికైన ***శప్తభూమి, నీల, ఒంటరి, కొండపొలం, మున్నీటి గీతలు, అర్ధనారి*** నవలలు సాహితీలోకంలో ఒక కదలికను తీసుకొచ్చాయి. శప్తభూమి నవలకు కేంద్ర సాహిత్య అకాడెమి పురస్కారం లభించింది. కొండపొలం నవల సినిమాగా రూపొందింది. శప్తభూమి, మున్నీటి గీతలు నవలలు కూడా ఆ దారిలోనే ఉన్నాయి. తెలుగు నవలారంగంలో కొంతకాలంగా కనబడుతున్న స్తబ్ధతకు ఈ పోటీల వల్ల సడలింపు వచ్చింది. ఈ వాతావరణానికి కొనసాగింపుగా 2023 జులై 7,8,9 తేదీలలో ఫిలడెల్ఫియాలో జరగనున్న 23వ తానా మహాసభల సందర్భంగా తెలుగు సాహిత్యంలోనూ, ప్రపంచ సాహిత్యంలోనూ కలకాలం నిలబడే నవలలను వెలికి తీసుకురావాలనే తానా ప్రయత్నానికి స్పందించి ఈ పోటీలో పాల్గొనవలసిందిగా తెలుగు రచయితలందరికీ విజ్ఞప్తి చేస్తున్నాము.

### నిబంధనలు

- నవలలు తెలుగు జీవితాన్ని ప్రతిబింబించాలి.
- ప్రపంచంలోని ఎక్కడివారయినా ఈ పోటీకి నవలలు పంపించవచ్చు.
- నవలకు పేజీల పరిమితి లేదు.
- బహుమతికి ఎన్నిక కాని నవలలను తిప్పిపంపడం సాధ్యంకాదు. కాబట్టి జిరాక్స్ కాపీలు కూడా పంపవచ్చు.
- నవలలు తమ స్వంతమని, అనువాదాలు, అనుసరణలు కావని, ఇంతకుముందు ఎక్కడా ప్రచురితం కాలేదని, ఎక్కడికీ ప్రచురణకు పంపలేదని, తానా పోటీ ఫలితాలు వచ్చేవరకూ ఏ ప్రచురణకు, పోటీకి పంపబోమని పేర్కొంటూ హామీపత్రాన్ని జతచేయాలి.
- నవలలు తప్పనిసరిగా స్పష్టమైన చేతివ్రాతతో కాని, డిటిపి చేసికాని పంపాలి.
- డిటిపి చేసిన నవలలను **2023tananovel@gmail.com**కు పంపవచ్చు.
- నవలల పై రచయిత పేరు, చిరునామా ఉండకూడదు. అవన్నీ కవరింగ్ లెటర్ పై ఉండాలి.
- నిర్వాహకుల నిర్ణయాలపై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలకు తావులేదు. వివాదాలన్నింటినీ అమెరికాలోని మేరీలాండ్ న్యాయపరిధిలో పరిష్కరించుకోవాలి.
- **బహుమతి పొందిన నవల ఉన్నత ప్రమాణాలను అందుకునేటట్లుగా ఉండాలన్నది తానా ఆకాంక్ష. ఆ ప్రమాణాలను అందుకునే నవలలు పోటీకి రాని పక్షంలో బహుమతి ఇవ్వకపోవడం కానీ లేదా పూర్తి బహుమతి తగ్గించడం కానీ, ఒకటి కంటే ఎక్కువ నవలల మధ్య పంచడం కానీ తానా నిర్ణయం ప్రకారం జరుగుతుంది.**
- **బహుమతికి ఎన్నికైన నవల మొదటి రెండు ముద్రణలను, ఇతర పారితోషికం ఏమీ లేకుండా ప్రచురించే హక్కు తానాకు ఉంటుంది.**
- **2021లో బహుమతి పొందినవారు ఈ పోటీలో పాల్గొనరాదు.**

---

**రచనలు అందవలసిన ఆఖరు తేది: 31 మార్చి 2023**

---

*రచనలు పంపవలసిన చిరునామా*

**అక్షర క్రియేటర్స్, ఎజి–2,**
**'ఎ' బ్లాక్, మాతృశ్రీ అపార్ట్‌మెంట్స్,**
**హైదర్‌గూడ, హైదరాబాద్–500029.**

*ఇతర వివరాలకు సంప్రదించండి*

**ఫోన్స్: 98493 10560**
**040–2970 1939**
**Email: 2023tananovel@gmail.com**

**లావు అంజయ్య చౌదరి**
తానా అధ్యక్షులు

**జంపాల చౌదరి**
కార్యక్రమ నిర్వాహకులు

**చంద్ర కన్నెగంటి**
తానా ప్రచురణల కమిటీ అధ్యక్షులు

## కళాతపస్వి

# కాశీనాథుని విశ్వనాథ్





***పాశ్చాత్య సంగీతపు పెనుతుఫానుకు రెపరెపలాడిన శాస్త్రీయ సంగీతానికి అరచేతులు అడ్డుపెట్టిన ఆ మహా దర్శకుడు తరలి వెళ్లిపోయాడు. మావి చిగురు తినగానే పలికే కోయిలను కోయిల గొంతు వినగానే తొడిగే మావిచిగురును చూపిన కళాహృదయుడు తన శకాన్ని ముగించాడు. తెలుగు ముగ్గు తెలుగు సిగ్గు తెలుగు కట్టు తెలుగు బొట్టు తెలిసిన తెలుగింటి వనితలు అతను లేక మరి తెరపైకి రారు.***

***ఒక కీర్తన, తిల్లాన, జావళి, జానపదం గుండె ఝల్లుమనేలా గజ్జె ఘల్లుమనిపించడం మళ్లీ చూడగలమా అతడు చూపినట్టుగా!***

ఆకలేసినవాడు అమ్మా అని ఎలా అంటాడో దెబ్బ తగిలినవాడు అమ్మా అని ఎలా అంటాడో తెలియడం చేతనే భావాల లోతును మనసుకు తాకించాడు. నరుడి బతుకు నటనే కావచ్చు. కాని అతణ్ణి తీసుకెళ్లి పోవాలనే ఈశ్వరుడి ఘటన మాత్రం రస హృదయుడైన తెలుగు ప్రేక్షకుడికి బాధాకరం. క్లేశమయం.

'బలమైన కళ మన ఆత్మగత సుగుణాలను శక్తిమంతంగా, విజయవంతంగా తట్టిలేపుతుంది. ఈ ప్రపంచానికి విజ్ఞానశాస్త్రం మేధ అయితే... కళ దాని ఆత్మ,' అంటాడు విశ్వవిఖ్యాత రచయిత మక్సీమ్ గోర్కీ.

అయిదున్నర దశాబ్దాలపైగా తన సృజనాత్మక శక్తితో వెండితెరపై అనేకానేక విలక్షణ దృశ్య కావ్యాలను సృష్టించి, ప్రేక్షకలోకాన్ని మంత్రముగ్ధుల్ని చేసి వారిలో ఉత్తమ సంస్కారాన్ని ప్రేరేపించిన కళాతపస్వి కాశీనాథుని విశ్వనాథ్ సినిమాను అక్షరాలా సమాజాన్ని ప్రభావితం చేయగల కళారూపంగా భావించారు. కనుకే అన్ని ఉత్తమ చిత్రాలు అందించ





గలిగారు. ఆ చిత్రాలన్నీ దివికేగిన ఆ మహనీయుణ్ణి అజరామరం చేసేవే. చలనచిత్ర చరిత్రలో ఆయనకు ప్రత్యేక స్థానాన్నిచ్చేవే.

ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లాలో ఒక మారుమూల గ్రామంలో పుట్టిన కుర్రాడు వాహినీ సంస్థలో పనిచేస్తున్న తన తండ్రి ప్రభావంతో చలన చిత్ర రంగంవైపు దృష్టి సారించకుంటే వెండితెరపై తెలుగువారు ఎప్పటికీ గర్వించదగ్గ ఆణిముత్యాలు ఆవిష్కృతమయ్యేవి కాదు. వాహినీ స్టూడియోలో సౌండ్ ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తూనే తన నిశిత పరిశీలనతో స్క్రీన్‌ప్లే రచనలో మెలకువలు గ్రహించి అంచెలంచెలుగా ఎదిగి దర్శకత్వం వహించే స్థాయికి చేరుకున్న సృజనకారుడు విశ్వనాథ్. మాలపిల్ల, మల్లీశ్వరి, మాయాబజార్ వంటి చిత్రాలు దర్శకులకు కీర్తిప్రతిష్ఠలు తెచ్చి వారిని ఉన్నత శిఖరాల్లో నిలిపితే మళ్లీ *శంకరాభరణం* చిత్రంతో విశ్వనాథ్‌కు అంతటి గౌరవం దక్కింది.

*శంకరాభరణం* చిత్రానికి ముందు... ఆ మాట కొస్తే దర్శకత్వం వహించిన తొలి చిత్రం ఆత్మగౌరవం మొదలుకొని ఆయన చేతుల్లో రూపుదిద్దుకున్న చిత్రాలన్నీ ప్రశంసలందుకున్నవే. కాకపోతే *శంకరా భరణం* ఆయన ఆత్మ. తెలుగు చలనచిత్ర చరిత్రంటే *శంకరాభరణం* చిత్రానికి ముందూ, తర్వాతా అని అందరూ అనుకుంటున్నారంటే దాని వెనకున్న ఆయన కృషి అసామాన్యమైనది. ఒక సంగీత విద్వాంసుణ్ణి ప్రధానపాత్రగా మలిచిన *శంకరాభరణం* చిత్రం ఆయన నిర్మించుకున్న బలమైన దుర్గం. అనంతరకాలంలో దాన్ని దాటి ఆయన బయటకు రాలేకపోయారన్న విమర్శలు లేకపోలేదు. అయితే అవన్నీ కథాపరంగా వేటికవే విలక్షణమైనవి. వాటిలో అంతర్లీనంగా ఉండే సందేశాలూ భిన్నమైనవి. ఏ కులవృత్తయినా గౌరవ ప్రదమైనదని, దాని ముందు ఎంతటి సిరి సంపదలైనా వెలవెలబోతాయని చాటే స్వయంకృషి, ఎంతో ఎత్తు ఎదగటానికి ఆస్కారమున్న నృత్య కళాకారుడు జీవితంలో ఓడిపోయిన వైనాన్ని చూపే సాగరసంగమం, పెళ్లంటే ప్రేమంటే తెలియని అమాయక యువకుడికి నిస్సహాయ యువతితో ముడివేసిన స్వాతిముత్యం, కులాల అంతరాలను పెంచిపోషించే ఆచారాలను ప్రశ్నించే గుణమే అన్నిటి కన్నా ప్రధానమైనదని చాటి చెప్పే సప్తపది, ఎంత ఎత్తుకు ఎదిగినా శిష్యుణ్ణి చూసి అసూయపడి, అతని ప్రాణాన్నే బలిగొన్న గురువు వైనాన్ని చూపిన స్వాతికిరణం... ఇలా ఎన్నెన్నో విలక్షణ చిత్రాలు ఆయనవి.

ఏ తరాన్నయినా ప్రభావితం చేయగల, స్ఫూర్తి నింపగల కథనాలతో విశ్వనాథ్ చిత్రాలు నిర్మించటం యాదృచ్ఛికం కాదు. సినిమా ఎంత పదునైన ఆయుధమో గ్రహించి, దాన్ని చాలా బాధ్యతా యుతంగా ఉపయోగించాలని తొలినాళ్లలోనే గ్రహించాడాయన. 'సమాజానికి మంచి చేయక పోయినా ఫర్వాలేదు... చెడు చేయకుండా జాగ్రత్త వహించటం నా కర్తవ్యమని భావిస్తాను,' అని ఒక ఇంటర్వ్యూలో విశ్వనాథ్ చెప్పిన వైనాన్ని గుర్తించు కుంటే ఆయన ఔన్నత్యం అర్థమవుతుంది. ఈ క్రమంలో ఆయనకు దాదాసాహెబ్ ఫాల్కే అవార్డుతో సహా ఎన్నో పురస్కారాలు లభించాయి. ఎన్టీఆర్, అక్కినేని మొదలుకొని కృష్ణ, శోభన్‌బాబు, చిరంజీవి, వెంకటేష్, శ్రీకాంత్ వరకూ ఎందరో హీరోలతో ఆయన సినిమాలు రూపుదిద్దుకున్నాయి. వీరిలో అత్యధికులకు అప్పటికే ఉన్న ఇమేజ్‌కు భిన్నమైన పాత్రలిచ్చి, వారి అభిమానులతో సైతం ప్రశంసలు పొందటం సామాన్యమైన విషయం కాదు. అదే సమయంలో అంతక్రితం ఎవరికీ పరిచయం లేని సోమయాజులు వంటివారిని సైతం ప్రధాన పాత్రల్లో నటింపజేసి వారికి ఎనలేని కీర్తిప్రతిష్ఠలు తెచ్చి పెట్టారు. ఆరోజుల్లో ఎక్కడికెళ్లినా సోమయాజులుకు పాదాభివందనాలు ఎదురయ్యేవంటే శంకరశాస్త్రి పాత్ర ప్రజల్లో ఎంతటి బలమైన ముద్రవేసిందో తెలుస్తుంది.

ఆయన నిర్మించిన చిత్రాలకు పనిచేసిన నటీ నటులైనా, గీత రచయిత లైనా ప్రేక్షకులకు ఎంత దగ్గరయ్యారంటే... తదనంతరం ఆ చిత్రాల పేర్లే వారి ఇంటిపేర్లుగా మారిపోయాయి. సిరివెన్నెల సీతా రామశాస్త్రి, శుభలేఖ సుధాకర్, శంకరాభరణం రాజ్యలక్ష్మి తదితరులు ఇందుకు ఉదాహరణలు. ఇక నటుడు సోమయాజులకైతే శంకరాభరణంలోని శంకరశాస్త్రి పాత్ర పేరే అసలు పేరుగా స్థిరపడి పోయింది. సంగీత, సాహిత్యాలకు పెద్ద పీట వేసే నైజం కనుకే విశ్వనాథ్ చిత్రాల ద్వారా వేటూరి, సీతా రామశాస్త్రి వంటి అపురూపమైన గీత రచయితలు పరిచయమయ్యారు. సుదీర్ఘకాలం పాటు చిత్ర పరిశ్రమలో దిగ్గజాలుగా వెలుగులీనారు. జాతీయ స్థాయిలో తెలుగువారికి తొలిసారి ఉత్తమ చిత్రంగా స్వర్ణకమలంతోపాటు మరో 3 అవార్డులు కట్టబెట్టిన చిత్రం శంకరాభరణం. ఇక ఆస్కార్‌కు భారత అధికారిక నామినేషన్‌గా వెళ్లిన తొలి తెలుగు చిత్రం స్వాతిముత్యం. 93 ఏళ్ల వయసులో కన్నుమూసే ముందురోజు కూడా ఆయన ఓ పాటను కుటుంబ సభ్యులకు చెప్పి రాయించారని విన్నప్పుడు విశ్వనాథ్ గొప్పతనం అర్థమవుతుంది.

నిరంతర అధ్యయనం, నిశిత పరిశీలన ఉన్న వారి మెదడు ఎప్పటికీ సారవంతమైనదే. వారు ఎప్పటికీ సృజనకారులే. నిత్య యవ్వనులే. చిరంజీవులే.

ఆయన స్మృతికి 'తానాపత్రిక' వినమ్రంగా నివాళులర్పిస్తోంది.





# మూగబోయిన వాణి

**'తెలి మంచు కరిగింది తలుపు తీయనా ప్రభూ'.. ఎంత కమ్మని గొంతు. ఉషోదయం వేళ మనసుని ఉల్లాసంగా తట్టిలేపే మృదు మధురమైన కంఠస్వరం వాణీ జయరామ్ సొంతం.. అలాంటి ఆ కంఠస్వరం మూగబోయింది.**

**పదాలకు పదోన్నతి చేకూరేలా ఒక వినూత్నమైన బాణీతో ప్రపంచానికి ఎన్నో పాటలను బహుమతిగా ఇచ్చిన కోకిలలా జీవించిన వాణీ జయరామ్‌గారు ఇప్పుడు ప్రశాంతించారు. తన మధురమైన గాత్రంతో సినీ సంగీతానికి విశేష సేవలందించి ఎంతోమంది హృదయాలను గెలిచారు వాణీ జయరామ్‌గారు. పాన్  ఇండియా స్థాయిలో బలమైన శాస్త్రీయ పునాదిని నిర్మించారామె. వాణీగారి మృతి భారత సినీ పరిశ్రమకు, సంగీత ప్రపంచానికి తీరని లోటు.**

వాణీ జయరాంగారి అస్తమయం నన్ను ఎంతగా కలిచివేసిందంటే, వేరే ఏ ఆలోచనలు లేకుండా, నిద్రాహారాలు లేకుండా ఆవిడ పాటలనే వరుసగా వింటూ ఫిబ్రవరి 5, 2023 నాటి ఆదివారమంతా గడిపేసేంత!

అన్నమయ్య కీర్తనల్లో వాణీ జయరాంగారు పాడిన ఈ వాక్యాలే నా చెవుల్లో రింగుమంటున్నాయి- 'పలుగాన లహరి యింపుల రాల్గరంగా బలసి వినువారి చెవి బడలిక దొలంగ'. అలా చెవుల బడలికను పోగొట్టే విధంగా పాడగలిగిన అతికొద్ది మందిలో వాణీ జయరాంగారు మొదటి వరుసలో ఉంటారు.

ఒక సభలో వేటూరిగారు వాణీ జయరాం గారిని ప్రశంసిస్తూ, 'her voice is our national asset' (ఆవిడ స్వరం మన జాతి సంపద), అన్నారు. శృంగారం కానీ, భక్తి కానీ, వైరాగ్యం కానీ, ఏ రసమైనా సరే ఆవిడ పాడుతుంటే ఆ పాటలో ఆవిడ నిష్ఠ, తపస్సు, వేదన కనపడతాయని ఆయన కొనియాడారు.

శంకరాభరణం సినిమాకి ప్రాణం- దొరకునా ఇటువంటి సేవ- ఆ పాటకు ప్రాణం పోసింది వాణీ జయరాంగారి గాత్రమని అన్నారు. మహారాజ వేంకటప్పయ్యగారు, వాణీజయరాంగారు - వీరిద్దరు పాడిన మానస సంచరరే కీర్తన మాత్రమే వేటూరి గారిని ఆకట్టుకుందంట. అంత మహాగాయని వాణీ జయరాంగారు.

ఇటీవలే భారత ప్రభుత్వం వాణీ జయరాం గారికి పద్మభూషణ్ పురస్కారం ప్రకటించింది. ఆమె రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా

* రహ్మానుద్దీన్ షేక్

పురస్కారం అందుకునే దృశ్యం అప్పటికే ఊహించు కున్న నాకు ఇంతలోనే ఆవిడ లేరనే వార్త సహింప రానిదిగా అయింది.

అది బహుశా 1948వ సంవత్సరం, రాయ వేలూరు దగ్గర ఒక చిన్న గ్రామం. రెండు మూడేళ్ల పాప ఉదయాన్నే సంగీతసాధన చేస్తోంది. ఆ పాప పాటలు విన్న ఇరుగు పొరుగువారు ఆమె గొప్ప గాయకురాలు అవుతుందని ప్రశంసించారు. ఆ పాప అంత చిన్న వయసులోనే రాగాలను గుర్తుపట్టే స్తుందట. ఆమె పాడుతుంటే వినే వారు మైమరిచి పోతున్నారట. పుట్టగానే పూవు పరిమళిస్తుంది అన్న చందాన బాల్యంలోనే బాలసంగీతమేధావిగా పేరు తెచ్చుకున్న వాణీజయరాం ఆ చిన్న పాప. ఆ చిన్నపాపే ఎదిగి భారతదేశ నేపథ్య గాయకుల్లో తనదైన ముద్ర వేసుకుని, హిందీతో మొదలుపెట్టి 19 భాషల్లో 11 వేలకు పైగా పాటల్ని పాడి శ్రోతలను అభిమానులుగా మార్చుకున్నారు. పాడిన ప్రతి పాటలోనూ అద్భుతమైన గాత్రాన్ని అందించి మేటి గాయని అనిపించుకున్నారు.

తమిళనాడులోని వేలూరులో 1945 నవంబరు 30న పద్మావతి, దురైస్వామి అయ్యంగార్ దంపతుకు ఎనిమదవ సంతానంగా జన్మించారు. ఆమె పుట్టాక పేరు పెట్టేందుకని పుట్టుక వివరాలతో ఒక సిద్ధాంతిని వాళ్ల నాన్న సంప్రదించగా, అతను ఈ పాప పెద్ద గాయని అవుతుందని కలైవాణి (కళావాణి) అని పేరు పెట్టమని సూచించాడట. అలాగే పేరు పెట్టారు. అమ్మ పద్మావతి శాస్త్రీయ సంగీతంలో పాటలు పాడేవారు. వాణీజయరాంగారి అక్కలు కూడా పాటలు పాడేవారట. పద్మావతిగారు వైణికురాలు కూడా. ఆవిడ రంగ రామానుజ అయ్యంగార్ దగ్గర వీణ నేర్చుకున్నారు. తండ్రి దురైస్వామికి కూడా సంగీతమంటే మక్కువ. అలా ఆమె చుట్టూరా కర్ణాటక సంగీతం వినపడేది. ఆ నేపథ్యంతో ఆమెకు సంగీతం అలవడింది. కానీ వాణీజయరాంకు సినిమా పాటలంటేనే ఎక్కువ ఇష్టం. సీలోన్ రేడియో వాహికలో వచ్చే బాలీవుడ్ హిందీ పాటలను విని, సాధన చేసేవారట. అలా శాస్త్రీయ సంగీతంకన్నా లలిత సంగీతం, సినిమా పాటల మీదే ఆవిడకు ఎక్కువ ఇష్టమయింది.

ఎనిమిదేళ్ల వయసులోనే ఆవిడ మద్రాస్ (ప్రస్తుత చెన్నై) ఆల్ ఇండియా రేడియోలో పాడారు. కానీ అప్పటికి వాణి సంగీతం నేర్చుకోలేదు. ఆమె అక్క కడలూర్ శ్రీనివాస అయ్యంగార్ దగ్గర శాస్త్రీయ సంగీతం నేర్చుకుంటున్నపుడే వాణి కూడా ఎవరికీ కనిపించకుండా సాధన చేసేది. అయ్యంగార్ ఈ విషయాన్ని గమనించి వాణికి కూడా సంగీతం నేర్పడం మొదలుపెట్టారు. ఐదేళ్ల నాటికే ఆమె ఏకసంథాగ్రాహి కావడంతో దీక్షితార్ కృతులు నేర్చు కుంది. ఒకవేళ వాణి మంచి గాయని కావాలంటే మద్రాసు (చెన్నై)కు వెళ్లి అక్కడి గురువుల దగ్గర సాధన చేయించాలని వాణి తల్లిదండ్రులకు అయ్యంగార్ సూచిస్తారు. అలా చెన్నై చేరాక వాణి టిఆర్ బాలసుబ్రహ్మణ్యం (జిఎన్‌బి శిష్యులు) దగ్గర, ఆర్ఎస్ మణి (సెమ్మన్గుడి శిష్యులు) దగ్గర సంగీత సాధన చేసారు. బాలమేధావి వాణి పదేళ్ల వయసు లోనే మూడు గంటలపాటూ కచేరీ చేసి చెన్నై సంగీత ఆస్థానాల్లో మంచి గుర్తింపు సాధించారు.

చెన్నైలోని క్వీన్ మేరీస్ కళాశాల నుంచి డిగ్రీ పూర్తి చేసుకుని వాణి బ్యాంకు ఉద్యోగంలో చేరారు. 1967లో హైదరాబాదుకు ఉద్యోగరీత్యా బదిలీ అయింది. హైదరాబాదులోనే జయరాంతో ఆమెకు వివాహమయింది. జయరాం స్వతహాగా సితార్ వాద్యకారుడు. జయరాం తల్లి, వాణి అత్తగారికి కూడా సంగీతమంటే ఇష్టం. అలా అత్తగారింట్లో కూడా వాణీ జయరాంకు సంగీతం దూరం కాలేదు. పెళ్లయాక వారు బాంబే (నేటి ముంబై) చేరుకున్నారు. అక్కడ ముంబైలో జయరాం ప్రోద్బలంతో వాణి హిందుస్తానీ సంగీతం నేర్చుకున్నారు. హిందుస్తానీ సంగీతంలోని పటియాలా ఘరానాకు చెందిన అబ్దుల్ రహ్మాన్ దగ్గర వాణి సంగీత సాధన చేసేవారు. రోజూ దాదాపు పది గంటలపైన సాధన చేసే ఆరోజుల్లో వాణి హిందుస్తానీ సంగీతంలోని ఎన్నో మెళకువలు నేర్చుకున్నారు.



### వాణి తెలుగు హిట్ సాంగ్స్ కొన్ని...

| | |
|---|---|
| ❖ అభిమానవంతులు | ఎప్పటివలె కాదురా నా సామి... |
| ❖ స్వాతికిరణం | తెలి మంచు కరిగింది తలుపు తీయనా ప్రభూ, ఆనతినీయరా హరా.., శివానీ భవానీ.., |
| ❖ శంకరాభరణం | దొరకునా ఇటువంటి సేవ.., ఏ తీరుగ నను.., పలుకే బంగారమాయెనా |
| ❖ పూజ | పూజలు చేయ పూలు తెచ్చాను... |
| ❖ సీతామాలక్ష్మి | ఏ పాట నే పాడను... |
| ❖ శృతిలయలు | ఆలోకయే శ్రీబాల... |
| ❖ తిరుపతి | తప్పెట్లోయి తాళాలోయి |
| ❖ సీతాకోకచిలుక | సాగర సంగమమే..., అలలు కలలు ఎగసి... |
| ❖ స్వర్ణకమలం | అందెల రవమిది |
| ❖ మంగమ్మగారి మనవడు | శ్రీ సూర్యనారాయణ |
| ❖ గుప్పెడుమనసు | నేనా పాడనా పాట... |
| ❖ ఘర్షణ | ఒక బృందావనం... |

ఠుమ్రీ, భజన్, గజల్ పాడే విధానాలను పూర్తిగా నేర్చుకున్నారు. ఈ సంగీత సాధనకు ఉద్యోగం అడ్డు కాకూడదని ఆమె ఉద్యోగానికి రాజీనామా చేసారు. పూర్తిగా సంగీతసాధనకే తన సమయాన్ని వెచ్చించారు. 1969లో తొలిసారి ముంబైలో కచేరీ చేసారు. ఈ కచేరీ వలన ఆమెకు మరెన్నో కచేరీలు చేసేందుకు ఆహ్వానాలు వచ్చాయి. ఈ కచేరీల్లోనే ప్రఖ్యాత బాలీవుడ్ సంగీత దర్శకుడు వసంత్ దేశాయ్ వాణి గళాన్ని విని, ఆమెకు అవకాశం ఇవ్వాలనుకున్నారు. మొదటగా ఒక మరాఠీ నాటకానికి పండిత్ కుమార్ గంధర్వతో కలిసి పాడారు. ఈ అవకాశంతో వాణి మహారాష్ట్రలో వివిధ ప్రాంతాల్లో మరాఠీ పాటల కచేరీలు చేసారు.

1971లో ప్రఖ్యాత దర్శకుడు హ్రిషికేష్ ముఖర్జీ హిందీ సినిమా గుడ్డీని ధర్మేందర్, జయబాదురీ జంటగా నిర్మిస్తున్న సమయం. సినిమాకు గేయ రచయితగా గుల్జార్, సంగీత దర్శకులుగా వసంత్ దేశాయ్‌లను నిర్ణయించాక కొత్త గాయకులతో పాడించాలని వసంత్‌కు ముఖర్జీ సూచించగా, వసంత్‌దేశాయ్ వాణికి ఈ సినిమాలో పాడేందుకు అవకాశం ఇచ్చారు. అలా వాణీ జయరాంకు హిందీ సినిమాలో పాడే అవకాశం కలిగింది. గుల్జార్ రాసిన మూడు పాటలు- బోలే రే పపీహరా, హమ్ కో మన్‌కి శక్తి దేనా, హరి బిన్ కైసే జియూఁ - పాటలకు హిందుస్తానీ బాణీలు కట్టిన వసంత్ దేశాయ్, వాణికి మంచి పాటలను అందించగలిగారు. తొలి చిత్రం తోనే వాణీ జయరాంకు మంచి పేరు వచ్చింది. సినిమాలో జయబాదురీ నటనకు తగ్గట్టుగా వాణీ జయరాం స్వరం ఉండటం ప్రేక్షకులను ముగ్ధుల్ని చేసింది.

తొలి సినిమాలో పాడిన పాటలకు వాణీ జయరాంకు పెద్ద గుర్తింపు వచ్చింది. బోలేరే పపీహరా పాటకు ఐదు పురస్కారాలను అందుకుంది వాణీ జయరాం. ఈ పురస్కారాల్లో ప్రతిష్ఠాత్మక తాన్‌సేన్ పురస్కారం కూడా ఉంది.

గుడ్డీ సినిమాతో వచ్చిన పేరుతో వాణీ

జయరాంకు ఎన్నో హిందీ సినిమాలలో పాడే అవకాశం వచ్చింది. దిగ్గజ గాయనీమణులు లతా మంగేష్కర్, ఆషా భోంస్లే, గీతా దత్‌లతో సమానంగా వాణీ జయరాంకు అవకాశాలు వచ్చాయి. నాటి పేరున్న గాయకులు మొహమ్మద్ రఫీ, కిశోర్ కుమార్, ముఖేశ్, మహేంద్ర కపూర్‌లతో జంటగా పాడే అవకాశాలు వచ్చాయి. నౌషాద్ తను సంగీతం అందిస్తున్న సినిమా పాకీజాలో వాణీ జయరాంకు అవకాశమిచ్చారు. పహాడీ రాగంలో వాణీ పాడిన మోరా సాజన్ సౌతన్ ఘర్ జాయే ఠుమ్రీకి మంచి పేరు వచ్చింది.

1973 నుండి వాణీ జయరాంకు దక్షిణాది సినిమాలలో కూడా పాడే అవకాశం వచ్చింది. స్వప్నం సినిమాలో ఆవిడ పాడిన, 'సౌరయుధత్తిల్ విడర్నోరు కళ్యాణం' పాటతో మలయాళ సినిమా రంగంలో అడుగుపెట్టిన వాణీ జయరాం ఎంకె అర్జునన్, జి దేవరాజన్, సలీల్‌చౌదరీల సంగీత దర్శకత్వంలో ఎన్నో పాటలు పాడారు. తన కెరీర్‌లోనే అత్యధిక పాటలు పాడారు.

1973లోనే వాణీ జయరాం తమిళ సినిమాకు కూడా పరిచయమయ్యారు. 'పొన్మాయుమాన ఎదిర్కాలం' అనే పాటను ఎస్‌వి సుబ్బయ్య సంగీత దర్శకత్వంలో పాడారే కానీ ఆ సినిమా విడుదల కాలేదు. వీట్టుక్కు వంద మరుమగళ్ సినిమా కోసం 'ఓరిడమ్ ఉన్నిడమ్' డ్యుయెట్ పాడారు. వాణీ జయరాం రెండవ తమిళ సినిమా 'సొల్లదాన్ నినైక్కిరేన్'. ఇందులో ఆవిడకు ఎంఎస్ విశ్వనాథన్‌తో పనిచేసే అవకాశం వచ్చింది. 'మలర్పోల్ సిరిప్పదు పదినారే' పాట పాడారు. అయితే వాణీ జయరాంకు తమిళంలో పేరు తెచ్చిపెట్టిన పాట 1974లో దీర్ఘ సుమంగళీభవ సినిమాలోని 'మల్లిగయెన్ మనంగుం'. ఈ పాటను కెఆర్ విజయ సైతం తనకు ఇష్టమైన పాటగా చెప్పుకున్నారు. ఆపై ఎన్నో మంచి పాటలను తమిళ సినిమాకు అందించారు వాణీ జయరాం. 1976 నాటి సినిమా అపూర్వ రాగంగళ్ లోని 'ఏళు స్వరంగళుక్కుళ్' పాటకు ఆమెకు తొలి జాతీయ ఉత్తమ నేపథ్య గాయని పురస్కారం లభించింది.

తెలుగులో తక్కువ పాటలే పాడినా, అన్నీ చాలా విభిన్నమైనవి, వాణీ జయరాం మాత్రమే పాడగలరేమో అనిపించేలా చేసేవి.

కర్ణాటక శాస్త్రీయ సంగీతంలోని ఒక రాగం పేరుతో కె. విశ్వనాథ్ గారు నిర్మించిన *శంకరాభరణం* సినిమాలో వాణీ జయరాం పాటలకు మంచి గుర్తింపు వచ్చింది.

అంతకు ముందు 1973 నుండి తెలుగులో వాణీ జయరాం పాడుతున్నా, శంకరాభరణంతో ఆవిడకంటూ ఒక ముద్ర ఏర్పడింది. శాస్త్రీయ సంగీతంలో పాడే బాలుడిగా వాణీజయరాం శంకరాభరణంలో, శృతిలయలులో, స్వాతికిరణంలో కనిపిస్తారు.

పూజలు చేయ పూలు తెచ్చాను అంటూ వాణీ జయరాం పాడుతుంటే వైమరుపు పొందని హృదయాలుండవేమో. ఎలాంటి భావావేశంలో ఉన్నా భక్తిభావంలోకి తెచ్చిపడేస్తుంది ఈ పాట.

ఎన్నెన్నో జన్మలబంధం పాటలో ఆ పాటకు, చిత్రీకరణకు తగ్గ లేతగొంతు భలే నప్పుతుంది. ఆ పాట మధ్యలో ఇంటర్ల్యూడ్ గా వచ్చే ఆలాపన భలే ఉంటుంది. బహుశా వాణీజయరాం కాకుండా మరెవరైనా పాడుంటే అంత అందంగా ఉండక పోవచ్చు.

మరో చరిత్రలో 'విధి చేయు వింతలన్నీ' మరొక మంచి పాట. పురాణ స్త్రీ పాత్రల జీవితాల్లో జరిగిన పోరాటాల ఉదాహరణనిస్తూ సాగే సాహిత్యం బావుంటుంది.

'నువ్వడిగింది ఏనాడైనా కాదన్నానా...' పాట వాణీ జయరాం పాడిన పాటల్లో చాలా వైవిధ్యం ఉన్న పాట. ఇలాంటి పాటలు వాణీ జయరాం పాడతారా అనిపించే పాట. ఒక మూస పోసినట్టూ ఒకే విధమైన పాటలు వాణీ జయరాం పాడలేదు అనేందుకు ఈ పాట ఒక ఉదాహరణ.

ఆ తరువాత వాణీ జయరాంగారి పాటలు

తెలుగిళ్లలో సంగీతాలను పలికించాయి. శృతి లయలు, శంకరాభరణం మరువక ముందే స్వాతి కిరణంతో ఆవిడ పాటలు ఆబాలగోపాలాన్ని అలరించాయి.

రెండుసార్లు తెలుగులో పాటలకు జాతీయ ఉత్తమ నేపథ్య గాయని పురస్కారాన్ని అందుకున్నారు. ఒకసారి తమిళ పాట కోసం జాతీయ ఉత్తమ నేపథ్య గాయని పురస్కారాన్ని అందుకున్నారు.

తమిళంలో అపూర్వ రాగంగళ్‌లో పాటలకు మొదటిసారి 1975లో, తెలుగులో శంకరాభరణం సినిమాలోని అన్ని పాటలకు 1980లో, తెలుగులోనె మళ్లీ 1991లో స్వాతికిరణంలోని 'ఆనతి నీయరా' పాటకు జాతీయ ఉత్తమ నేపథ్యగాయని పురస్కారం అందుకున్నారు. ఇవే కాక ఫిలింఫేర్ పురస్కారాలు, రాష్ట్ర ప్రభుత్వాల పురస్కారాలు, అందుకోవటంతో పాటుగా 2004 కముకర బిరుదు, 2007లో దక్షిణ భారత మీరా బిరుదు కూడా సొంతం చేసుకున్నారు.

ఆవిడ ఆనతినీయరా అని పాడుతుంటే ద్రవించని హృదయాలుండవు. బహుశా ఇప్పటి వరకూ అంత క్లిష్టమైన పాట సినిమా పాటల్లో ఉండి ఉండకపోవచ్చు. భవిష్యత్తులో బహుశా రావచ్చు, రాకపోవచ్చు.

ఈ పాట మాత్రం చిరస్థాయిగా మిగిలిపోతుంది. సాహిత్యం ఒకెత్తు, అందుకు తగ్గ బాణీలు ఒకెత్తు అయితే, వాణీ జయరాంగారి మధుర స్వరంలో ఆ పాట వందెత్తులు తూగింది. పాటలో మారే స్వరాలాపన వింటున్నవారి మనస్సును కదిలిస్తుంది.

ఆ ఆనతే వాణీ జయరాంకు వచ్చి మన మధ్య నుండి పై సద్గతులకు చేరుకున్నారు.

ఆమె పాటల్లో ఆమె ఇంకా మన మధ్య సజీవం.

ఆవిడ పెళ్లి రోజునే ఆవిడ పోవడం దురదృష్టకరం.



FIA HOME FOODS™®

we love food



It all started with the passion for food and a simple idea. Within each individual home is a unique tradition and way of cooking, using age-old ingredients and recipes passed down to generations with love and care. We gathered a team of inspirational women to share and create their own recipes to bring back those nostalgic flavours to you.

Our idea is to deliver this love and care to your homes, in the form of our mouth-watering and remarkably fresh range of sweets, savouries and pickles. Just one taste will take you back to your sweet childhood memories and that's our guarantee!



Foodies In Andhra #Luv Fia

TO ORDER FROM OUR EXQUISITE HANDMADE RANGE OF FOOD VARITIES
PLEASE VISIT OUR WEBSITE

www.fiahomefoods.com

# బంతి

* భమిడిపాటి జగన్నాథరావు

రంగారావు చిరాగ్గా, విసుగ్గా తన ఇంటి 'బెల్' నొక్కేడు.

ఓ నిముషంలో ఆయన భార్య సీత తలుపు తీసింది. కాస్త మాసిన చీర, నుదురంతా చెమట, మొహంలో అలసట.



"తలుపు చప్పున తీసి తగలడొచ్చుగా- ఏ రాచ కార్యం చక్కదిద్దుతున్నావని ఈ ఆలస్యం? ఈ బరువుతో భుజం లాగేస్తోంది," అని బజారు నుంచి తెచ్చిన వెచ్చాల సంచి నేలమీదకు విసిరి కుర్చీలో కూలబడ్డాడు.

ఆవిడ 'ఫేన్' వేసి వెళ్లి మంచినీళ్ల గ్లాసు అందించింది. గడగడా తాగేసి, "ఓ కాఫీచుక్క నా నోట్లో పోయడంలాటిది ఏదైనా ఉందా?" అని అరిచినట్టుగా కసిరేడు. వంటింట్లోంచి కమ్మటి, ఘాటు వాసనలు బయటకు వస్తున్నాయి. "కాఫీ ఏదీ?" అని మళ్లా అరిచేడు.

"ఇదుగో- ఈ పోపు కోసం ఆగేను. వస్తున్నా," అని ఆవిడ హడావిడిగా వచ్చి కాఫీగ్లాసు అందించింది.

ఓ అరగంటకు ఆవిడ, "భోజనానికి లేవొచ్చు," అంది.

భోజనం చేస్తూ రంగారావు, "కూరలో పోపు మాడి చచ్చిందేం?" అన్నాడు.

ఆవిడ ఏం మాట్లాడలేదు.

"చెవుడు కూడా వస్తోందా?"

రంగారావు పెరుగు అన్నంలో ఉండగా, "మీ బావగారు ఫోన్ చేసేరు మీరు బయటకు వెళ్లినప్పుడు," అంది సీత.

"ఏం అంటాడు?"

"మా ఆడపడుచు నిర్మలకు వంట్లో బాగు లేదట. రోజూ జ్వరంట. వీలుచేసుకుని ఓ నెల్లాళ్లు సాయానికి రమ్మన్నారు. నిర్మల అందరికీ చేయడవే కాని, ఏనాడూ ఎవరినీ ఇబ్బంది పెట్టలేదు. మీ బావగారూ అంతేకదా. కష్టంలో ఉన్నవాళ్లకి సాయానికి వెళ్లడం అందరికీ మంచిదే," అని ఊరుకుంది.

"నీకు ఢిల్లీ వెళ్లి అవన్నీ తిరగాలని ఉందనుకుంటాను. అంత దూరం ఎవడు పోతాడు? పైగా బోల్డంత ఖర్చు. అమెరికాలో ఇద్దరు కూతుళ్లు ఉన్నారుగా- ఒకళ్లని పిలవొచ్చుగా. తగుదునమ్మా అంటూ ఇది ఇద్దరి ఆడపిల్లల పురుళ్లకీ అమెరికా వెళ్లిందిగా."

"ఆడపిల్లలు వయసు మళ్లిన అమ్మల సాయం తీసుకుంటారు కాని, అమ్మల సాయానికి రాలేక పోతున్నారనుకుంటాను. నేను వెళ్లి నిర్మలకు సాయంగా ఉండాలని ఉంది."

"ఈ మార్చి ఎండల్లో ఢిల్లీ ప్రయాణం కష్టం. ఖర్చు కూడా ఎక్కువ. వొద్దులే. దాని సంగతేదో అదీ, బావా చూసుకుంటారులే."

"మీ బావగారు రిటైరయిన ఆఫీసు బ్రాంచి ఈ ఊళ్లో ఉందిట. మనం ఒప్పుకుంటే ఇక్కడి ఆఫీసర్‌తో చెప్పి మనకు టిక్కెట్లు ఏర్పాటు చేస్తామన్నారు," అని ఊరుకుంది.

"అలాగా!?"

ఆ రాత్రి సుబ్బారావు ఢిల్లీ నుండి రంగారావుతో మాట్లాడేడు.

నాలుగోరోజున 'జి.టి.'లో ప్రయాణం. ఏ.సి. టిక్కట్లు. కాస్త హాయిగా ఉందని రంగారావు చల్లబడ్డాడు.

నిజాముద్దీన్‌కు సుబ్బారావు వచ్చి, తన కారులో ఇంటికి తీసుకెళ్లాడు.

ఆడపడుచు నిర్మలను చూస్తూనే, "చాలా చిక్కిపోయావ్ నిమ్మీ," అని దగ్గరకు తీసుకుంది కళ్లనీళ్లు పెట్టుకుని సీత.



*ప్రముఖ రచయిత భమిడిపాటి జగన్నాథ రావు 1934 జూన్ 20న కృష్ణా జిల్లా గుడివాడలో జన్మించారు. తెలుగు రచయితల్లో ప్రత్యేకమైన కథకుడుగా పేరుపొందారు. మనిషికి ప్రాణప్రదమైన మానవత్వం తల్లివేరుగా ఆయన కథలు అల్లుకొచ్చారు. సన్నటి ఆకుపచ్చ తీగలోంచి వికసించే పూలంతటి కోమలంగా వాటిని సృజించారు. విస్తారంగా రాయకపోయినా, కథల పందిరి నీడను ఆయనెన్నడూ వదిలిపెట్టలేదు. 'భమిడిపాటి జగన్నాథరావు కథలు' (1996), 'మువ్వలు' (2009), 'అడుగుజాడలు' (2012) పేరుతో మూడు కథాసంకలనాలు వెలువరించారు. వృత్తి రీత్యా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖలో జాయింట్ డైరెక్టర్ గా, ఏపీ గవర్నర్ ప్రెస్ సెక్రటరీగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి, పదవీ విరమణ చేశారు. ఫిబ్రవరి 6న హైదరాబాద్‌లో మరణించారు.*

పెద్ద ఎపార్ట్‌మెంట్. కిందనే ఉంది. చాలా సౌకర్యంగా ఉంది రంగారావుకి.

మర్రోజు నుండీ సీత పనిలోకి దిగిపోయి, నిర్మలను కూచోబెట్టి అన్నీ అందించింది. సుబ్బారావు నిర్మలను తీసుకెళ్లి అన్ని రకాల పరీక్షలూ చేయించి తీసుకొచ్చాడు. 'యూరినరీ ఇన్ఫెక్షన్.'

పదిహేను రోజులు ఆస్పత్రిలో ఉంచి, వైద్యం చేశారు. మొదటిరోజు మాత్రం రంగారావు బావతో కలిసి అతని కారులో ఆస్పత్రికెళ్లాడు. మర్రోజు నుండి సీత వెళ్లేది సుబ్బారావుతో. రంగారావు 'కూలర్' ఆన్ చేసుకుని చల్లగా ఇంటిపట్టునే ఉండి, విశ్రాంతిగా ఉన్నాడు.

ఓరోజు, "ఏం తోచడంలేదయ్యా, మీరిద్దరూ ఆస్పత్రిలోనే ఉంటున్నారుగా," అన్నాడు సుబ్బారావుతో.

మర్రోజు సుబ్బారావు అయిదురోజులు చూడవలసిన చోట్లకి వెళ్లి రావడానికి టూరిస్ట్ బస్ టిక్కెట్టు ఇచ్చాడు రంగారావుకు. ఏ.సి. కోచ్‌లో తాజ్ మహల్, ఫతేపూర్ సిక్రీ, జైపూర్, ఉదయపూర్ చూసి సుఖంగా తిరిగొచ్చాడు రంగారావు.

వచ్చిన రాత్రి, "నోరు కాయ కాసిపోయిందే ఆ రొట్టెల కూడు తిని. ఆ తిండి బలంగా ఉన్నా, మన రుచులుండవుగా! వంకాయ మషాలా వేసి వండవే సీతా," అని జారీచేసేడు.

ఆరోగ్యం కుదుటబడటంతో నిర్మల ఇంటికి వచ్చేసింది.

"నీ సాయం, ప్రేమ, ఆప్యాయతతో నేను బాగా అయ్యాను వదినా," అని సీతను దగ్గరకు తీసుకొంది.

"నీ ఆడపిల్లలిద్దరూ అమెరికాలో బాగా ఉన్నారుగా. ఓ నెల్లాళ్లు వచ్చి నీకు సాయంగా ఉండమనవే నిమ్మీ," అన్నాడు రంగారావు నిర్మలతో.

"వాళ్లెక్కడ రాగలరన్నయ్యా. వాళ్ల తాపత్రయాలు వాళ్లవి. అబ్బాయి కొత్త ఉద్యోగంలో జేరేడట. కోడలు 'ఎమ్.ఎస్'లో జేరిందట. ఆమె రాలేదు."

"అవున్లేవే. మా ఇద్దరి అబ్బాయిలు దేశంలోనే ఉన్నా మా దగ్గరకు వాళ్లూ రారు. వాళ్ల అవసరాలకు మాత్రం మనం పోవాలి. ఏవిటో? దగ్గరవాళ్లే దూరం అయిపోతున్నారు. కాలం, కలికాలం," అని రంగారావు మెట్ట వేదాంతంలాటిది వల్లించేడు.

ఆ తరువాత సీత ఇంకో పదిహేనురోజులు ఆడపడుచుకు అండగా ఉండి, ఆమె పూర్తి ఆరోగ్యంతో ఉన్నాక, "ఇక మేం వెళ్తాం," అంది.

నిర్మల ఓరోజు సీతకు కుతుబ్‌మినార్, లక్ష్మీనారాయణ ఆలయం, ఇండియాగేట్ అన్నీ చూపించింది. నలుగురూ రెండుపూటలూ హోటల్లో భోంచేశారు.

సీత, రంగారావు ఏభై రోజుల తర్వాత వెనక్కు వచ్చారు.

పదిరోజుల తర్వాత రంగారావు బయటకు వెళ్లి ఇంటికొచ్చి దగ్గరగా వేసి ఉన్న వీధి తలుపుతీసి లోపలికొచ్చి, చిన్న బల్లమీద ఉన్న నీళ్లు తీసుకుని తాగుతూ- రెండోగదిలోంచి గలగలా మాటలు, కిలకిలా నవ్వులూ వింటూ, దగ్గరగా మూసి వున్న తలుపుకేసి చూస్తున్నాడు.

ఇంతలో ఆ గదిలోంచి ఓ యువతి వచ్చి, "బాగా ఉన్నావా బాబాయ్" అంది.

"ఎప్పుడొచ్చేవే మంజూ," అన్నాడు రంగారావు.

"మూడు రోజులైంది."

"అయితే ఇప్పుడా రావడం? ఎక్కడుంటున్నావ్?"

"ఓ ముప్పయిరోజులు మా లెక్చరర్స్ కొందరికి 'ఓరియంటేషన్ కోర్సు' ఏర్పాటుచేసేరు. నలభై ఆడ టీచర్స్‌మి వచ్చాం. వాళ్లు ఇచ్చిన హాస్టల్లో ఉంటున్నాం అందరం. ఈరోజు మాకు ఓ 'హాఫ్ డే' ఆఫ్. సో... మీ దగ్గరకు," అంది నిండుగా నవ్వుతూ.

ఈ మంజుల రంగారావుకి వరసకి తమ్ముడి కూతురు. రంగారావుకు ఆడపిల్లలు లేకపోవడంతో మంజులంటే ప్రత్యేకమైన ఇష్టం.

"నువ్వు ఇంకా చిన్నపిల్లలా అయిపోయావే- ఏవిటి రహస్యం?" అన్నాడు మురిపెంగా.

"చిన్నపిల్లనేవిటీ? క్రితం నెలలో ముప్పయి అయిదు వెళ్లింది."

ఈ పిల్ల ఎక్కడుంటే అక్కడ తన చైతన్యంతో వాతావరణంలోను, చుట్టూ ఉన్నవాళ్లలోనూ ఉత్సాహం, హాయి వెదజల్లుతుంది. గలగలా ఉరవడితో ప్రవహించే నదిలాంటిది. ఆమె సాన్నిహిత్యంలో చుట్టు పక్కలవాళ్లు కొత్తరక్తం ఎక్కినట్టు మెరుస్తారు.

"మా దగ్గర ఓ వారం రోజులుండవే మంజూ," అన్నాడు రంగారావు.

"అందరం హాస్టల్లో ఉండాలన్నది నిబంధన కదా! వీలైనపుడల్లా వచ్చి వీలయినంత ఎక్కువసేపు గడుపుతాను బాబాయ్?"

"ఈ మధ్య నిర్మల దగ్గరకు ఢిల్లీ వెళ్లేం - దానికి వంట్లో బాగాలేకపోతే సాయంకోసం వెళ్లేం."

"అవునటగా- సీత పిన్ని చెప్పింది. అవును ఇప్పుడు ఎక్కడకు వెళ్లేవ్ బాబాయ్"

"బిల్లులు కట్టాలిగా సమయం దాటిపోతే ఇంట్లో చీకటి, టెలిఫోన్ మూగదైపోతుంది. ఎండలో చచ్చీచెడి వెళ్లి బిల్లు కట్టుకొచ్చాను. ఇంట్లో సరుకులు కూడా నేనే తేవాలి. అన్నీ నేనే చూసుకోవాలి గదా!" అన్నాడు నిష్ఠూరంగా.

"అవును బాబాయ్- నువ్వు ఉద్యోగంలో ఉండగా నీకింది వాళ్లనంతా గుప్పిట్లో ఉంచుకుని, నీ పనులన్నీ వాళ్లతో చేయించుకునేవాడివని చెప్పుకుంటారు. మరి ఉద్యోగ విరమణ తర్వాత మన పనులు మనమే చేసుకోవాలి గదా! అది నీకు కష్టంగా ఉంది," అంది మంజూ ఆ విషయాన్ని తేలిగ్గా తీసేస్తూ, నవ్వుతూ.

"నీకేం? నన్ను వేళాకోళం చేద్దామని నువ్వు ఎన్నైనా చెబుతావే."

"నేనింకా చెప్పగలను బాబాయ్- పిన్ని నలభై ఏళ్లుగా వంటింట్లో పొగలో, సెగలో, మంటల్లో మాడిపోతోంది. ఆ శ్రమతో పోలిస్తే నీ శ్రమ ఏపాటిది? పిన్ని ఇప్పుడు నివురుకప్పిన నిప్పులా ఉంది. ఇంకో విషయం చెప్పనా- ఢిల్లీ వెళ్లి నిర్మలత్తకు అన్నివిధాలా సేవచేసి, చిక్కిపోయి, నీరసంగా అయిపోయింది. ఆడవాళ్లకు ఎక్కడున్నా తరగని పనేకదా! నువ్వేమో ఢిల్లీలో ఇంటిపట్టునే ఉండి నున్నగా తయారయ్యావు. అదీ విషయం. ఇంకోసారి ఈ విషయాల గురించి ఆలోచించు. నాలుగురోజుల్లో మళ్లా వచ్చి ఓ రోజంతా మీతోనే ఉంటాన్లే!" అని సీతాకోకచిలకలా ఎగిరిపోయింది.

వెలుగు మాసిపోయి చీకట్లు కమ్ముకున్నాయి.

ఆ ఆదివారం మంజుల ఉదయాన్నే వచ్చింది.

టిఫెన్ తిని, "నేను ఓ రెండు గంటల్లో వస్తానే అమ్మాయ్. అవసరమైన పని. ఇవాళ ఇక్కడే ఉండు," అని రంగారావు వెళ్లిపోయాడు.

తిరిగి వచ్చి భోజనం చేస్తూ, "వంట కొంచెం తేడాగా గమ్మత్తు రుచిగా ఉంది. మంజూ, నువ్వు చేసేవా?" అన్నాడు.

"లేదు బాబాయ్. పిన్నిని తీసుకుని ఓ అనాథ పిల్లల శరణాలయానికి వెళ్లాను. భోజనం వండడమెందుకని- ఫర్లాంగు దూరంలో ఉన్న చిన్న మెస్ నుంచి కేరియర్ తెప్పించేను. పిన్నీ నేనూ కబుర్లు చెప్పుకుంటూ, పాతవీ కొత్తవీ ఎన్నో నెమరేసుకున్నాం."

రంగారావుకు ఏం మాట్లాడాలో తోచక భార్యకేసి, మంజులకేసి మార్చిమార్చి చూసి తినడంలో 'బిజీ' అయిపోయినట్టు ఉండిపోయేడు.

ఆ రాత్రి మంజులే వంట చేసింది. భోజనాలయినాక వెళ్లిపోతూ, "వచ్చే శుక్రవారంతో మా నెల్లాళ్ల కోర్సు అయిపోతుంది. శనివారం మీ దగ్గరకు వచ్చి, ఆదివారం రాత్రి రైలెక్కేస్తాను," అంటూ వెళ్లిపోయింది.

శనివారం ఉదయం రంగారావు బైటకు వెళ్లి, మధ్యాహ్నం పన్నెండున్నరకు చిరాగ్గా ఇంటికొచ్చేడు. ఇంట్లో మంజుల ఉండడం చూసి ఆయనకు కాస్త తృప్తిగా ఉంది.

మంజుల భోజనాలు చేస్తూ, "ఇవాళా మెస్ భోజనవే - తెలిసిందా?" అంది.

"నిజవా?!" అన్నాడు నమ్మలేనట్టు.

"సినిమాకు వెళ్తున్నాం. సాయంత్రం వస్తాం," అని మధ్యాహ్నం మంజూ, సీత బయటకు వెళ్లిపోయారు.

రాత్రి భోజనానికి రంగారావుని హోటలుకు తీసుకుపోయింది మంజూ. సీత హుషారుగా ఆటో లోకి చురుగ్గా దూరిపోయింది.

రాత్రి వచ్చేక రంగారావుకు తన చుట్టూ వాతావరణం వేడెక్కినట్టు అనిపించి, 'ఛ, ఛ - అంతా మామూలుగానే ఉంటుంది,' అని తనని తను అనునయించుకున్నాడు.

ఆదివారం ఉదయం పదిగంటలప్పుడు సీత మొగుడి దగ్గరకొచ్చి, "అనాథ పిల్లల శరణాలయంలో వాళ్లకు సాయంగా అక్కడే ఉందామనుకుంటున్నాను రేపణ్ణించి," అంది.

పక్కనే ఉన్న మంజుకేసి కోపంగా చూస్తూ, "ఇది నీ అయిడియానా?" అన్నాడు.

"లేదు బాబాయ్, నువ్వు క్లబ్బు కెళ్లినప్పుడు సీత పిన్ని వెళ్లి మాట్లాడి వచ్చిందట. అక్కడ కొన్నాళ్లు ఉంటుందట."

"అక్కడ వంటమనిషిగానా?" అన్నాడు కసిగా.

"కాదు," అంది సీత.

"ఆయాగానా?"

"అదీ కాదు."

"మరేం చేస్తావక్కడ?"

"ఆ పిల్లలకు శుచి, శుభ్రం, మంచి అలవాట్లు నేర్పిస్తూ వాళ్లకు దన్నుగా ఉండి మీద వాళ్లకు నమ్మకం, విశ్వాసం కలిగిస్తాను. రెండువేలు జీతం ఇస్తారు."

"మరి... నేనెక్కడ ఉండను?!" అన్నాడు.

"మనింట్లోనే. పనిమనిషి కాఫీ చేసుకోవడం నేర్పుతుంది. మెస్‌లో భోంచేయండి," అంది సీత తొణుకు, బెణుకు లేకుండా.

కాసేపు ఆగి, "నాకూ కాస్త విశ్రాంతి, విరామం, మనసుకు హాయి కావాలి ఈ వయసులోనైనా," అంది.

రంగారావుని చూస్తూ మంజు "బాబాయ్, పిన్ని ఆరోజుల్లోనే పెళ్లినాటికే ఇంటర్ పాసయింది. బి.ఏ.కు కట్టానన్నా నీవు కసిరి మానిపించేవుటగా. ఎనిమిదేళ్లు పిన్ని నేర్చుకున్న వీణను, 'ఇకచాల్లే సంగీతం,' అని అటకెక్కించేశావు. ఇవన్నీ మా అమ్మానాన్న చెప్పారులే. నీ అహంకారం తగ్గాలి బాబాయ్. ఈ వయసులోనైనా మీరిద్దరూ స్నేహితుల్లా ఉండకూడదూ?" అంది మంజుల.

"నాకు అహంకారం అంటావా?" అంటూ రంగారావు మంజులకేసి నిప్పులు కురిపిస్తూ చూసేడు.

"ఆ మాట నాదికాదు బాబాయ్. నీతో ఇన్నాళ్లు కాపురం చేసిన పిన్ని అంది. అసలేమందో వివరంగా చెప్పనా? 'వీళ్ల నాన్నగారికి- అంటే మీ మావగారికి చాదస్తంతో కూడిన అహంకారం. ఈయనది అర్థంలేని అహంకారం. ఇక మా అబ్బాయిది వాడి అహంకారం వాడిది,' అంది సీత పిన్ని నాతో నిన్నరాత్రి."

రంగారావుకు తనకింద భూమి బీటలువారి తను ఆ లోతుల్లోకి వెళ్లిపోతున్నట్టు అయి భీతి ఆవహిస్తోంది.

"నేనొక్కణ్ణి ఉండలేనే సీతా! ఈ వయసులో వంటరితనంలో నేను ఎండిపోతాను. ఇద్దరం కలిసే ఉందాం. శరణాలయానికి వెళ్లిపోవద్దు. ప్లీజ్," అన్నాడు లేచి భార్య చేతులు పట్టుకొని.

"అలా అయితే అలాగేలెండి. ఓ రెండు నెలలు మెస్ నుండి కేరియర్ తెప్పించుకుందాం. ఈలోపున మీరు నా దగ్గర వంట నేర్చుకోండి. రెండు నెలల తర్వాత ఇద్దరం కలిసి వండుకుందాం. బైటపనులకి నేనూ వస్తాను. సరేనా?" అంది సీత.

భార్య కంఠంలోంచి ధ్వనిస్తున్న నిబ్బరం చూస్తూ, భార్యకేసి భయం భయంగా చూస్తున్నాడు రంగారావు.

కాసేపటికి తేరుకుని ఏదో అనాలని, "చూశావా మంజూ మీ సీతపిన్ని నాది అహంకారం అంటోందా?" అన్నాడు.

"నీది ఔద్ధత్యం కూడా బాబాయ్."

"అదేవిటేవ్- పెద్దమాట వాడేవు. ఔద్ధత్యం అంటే ఏవిటి?" అన్నాడు.

"ఔద్ధత్యం అంటే నువ్వే. ఔద్ధత్యం కూడిన అహంకారం అంటే అర్థం- మీ జాతి లక్షణం."

*వార్త ఆదివారం, 9 నవంబరు 2003*

WWW.TECHINSURANCEINC.COM

# YOUR EMPLOYEES HEALTH OUR PROMISE



## HEALTH INSURANCE FOR IT COMPANIES

## BUSINESS INSURANCE

## VISITORS INSURANCE



**MURALI TALLURI**
**FOUNDER**
**+1 (512) 917 - 8686**
murali@techinsuranceinc.com

**TECH INSURANCE AGENCY**
EMPLOYEE BENEFITS & BUSINESS INSURANCE

(512) 917-8686
Fax:1-512-829-3488

Contact us:3000 Polar Ln, Unit#802
Cedar Park ,TX,78613






# ఏవో..... కొన్ని సళ్ళిస్తున్నాయి













## వంశీ ఆలాపన 2

ఎమ్మీ్వ రఘుతోపాటు విశాఖపట్నంలో విమానం దిగి, అరకు వెళ్లే ఆ కారు ఎక్కేను.

లక్కవరపుకోట, శృంగవరపుకోట దాటుతున్న కారు చిలకలగెడ్డ ఎప్పుడొస్తుందా? ఆ ఘాట్‌రోడ్ మీదికి ఎప్పుడెక్కుతామా అన్న ఆత్రం నాలో.

నా చేతిలో ఉన్న ఎనభై ఏడు పేజీల 'కాన్క' పుస్తకం చూసిన రఘు, "ఈ టైటిల్‌తో చలంగారి పుస్తకం ఒకటుందా?" అంటా అందుకుని పేజీలు తిరగేస్తా, "టాగూర్ పొయెట్రీకి ట్రాన్స్‌లేషనా," అంటుంటే, నేను చలంగారి ఆశ్రమానికి వెళ్లినప్పుడు చిక్కాల కృష్ణారావుగారి గదిమూల ప్రింటై పడున్న ఈ పుస్తకం ఫారాల్ని చూసిన విషయం చెబుతా, "ఇన్నాళ్లకి బయటికొచ్చిందీ పుస్తకం," అన్నాను.

"అలాగా?" అంటా పొడిగా నవ్వినా రఘు, "నీకో విషయం చెప్పాలి వంశీ," అన్నాడు.

"ఇప్పుడు చెబుతావా?" అన్నాను.

"ఔను... విశ్వనాథ్‌గారి కొత్త సినిమాకి మీ పసల పూడివాళ్లే నిర్మాతలు. అంతకుముందు సిరిసిరిమువ్వ తీశారుగదా?... ఇప్పుడు తీస్తున్న సినిమా పేరు సిరివెన్నెల," అన్నాడు.

"చెప్పు," అన్నాను.

"దీనికి కెమెరామేన్ని నేనే. మనకీ ఆ సినిమాకీ షెడ్యూల్స్‌లో డేట్స్ క్లాష్ వచ్చేలాగున్నాయి. నేను అలాగెళ్లినప్పుడు నీకు అలవాటైన నా అసిస్టెంట్ సుబ్బారావు వర్క్ చేస్తాడిక్కడ," అన్నాడు.

"ఈ సినిమాలో అరకుని మా గొప్పగా చూపిద్దాం అనుకున్నాం గదా రఘూ?" అన్నాను.

"సరే నేను ఉన్నన్ని రోజులు చేద్దాం. అక్కడ పెద్దాయన దగ్గర ఛాన్స్ మరి," అన్నాడు

కాన్క... వాన మసకలో మరుగుపడ్డది. పల్లెల్లో ఎవరూ పని చేయడంలేదు. బయళ్లు నిర్జనంగా ఉన్నాయి. వర్షాగమనం, 'నీ నల్లని కళ్లలో గానంగా

రూపొందుతుంది. నీలి పమిటని ముసిగేసుకున్న నీ శిరోజాల కోసం ఆషాఢం, మల్లెపూలతో నీ ద్వారంవద్ద వేచి ఉంది.'

ఘాటీ దిగిన మా కారు లోయలోకొచ్చేసింది. దారి పక్కనే నిలబడ్డ ఆ వివిఎస్ పట్నాయక్ మా కారు ఆపి రఘుని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో దింపేక వెనక్కొస్తుంటే, "అదేంటి నేనుండేదెక్కడ?" అన్నాను.

ఆ పోలీస్‌స్టేషన్ పక్కదారమ్మట ఒక మెట్టమీద కొత్తగా కట్టిన ఆ జడ్‌పి గెస్ట్‌హౌస్ దగ్గరకి తీసుకెళ్లేడు.

50 ఏళ్ల బొజ్జన్న అనే గిరిజనుడొచ్చి డిక్కీలో నా సామాన్లన్నీ పట్టుకెళ్తున్నాడు రూమ్‌లోకి.

"ఇందులో రెండు రూమ్‌లున్నాయి. దూరంగా కట్టి ఉన్న ఆ సపరేట్ రూమ్ మనకివ్వరు," అన్నాడా పట్నాయక్.

"ఎందుకివ్వరు?" అన్నాను.

"అది కలెక్టర్‌గారు దిగినప్పుడు వారికోసం," అనేసెళ్లిపోయేడు.

సామాన్లన్నీ సర్దుతుంటే వచ్చి సాయం చేస్తున్న బొజ్జన్న, "మీ వాళ్లెవరు దిగుతారోకానీ పక్క రూమ్ కూడా మీకే సారూ," అన్నాడు.

అతన్నే చూస్తా 'అలాగా' అన్న టైపులో నవ్వుతుంటే, "వేడ్నీళ్లు కావాలంటే హీటరుంది నా దగ్గర," అంటా చివర్లో గుండ్రాలు తిరిగున్న ఆ ఇనుప రాడ్డు తెచ్చిచ్చేడు.

దాంతో ప్లాస్టిక్ బకెట్లో ఉన్న నీళ్లని కాగబెట్టుకుని స్నానం చేసి బయటికొచ్చేకా ఖాళీగా ఉన్న ఆ పక్క రూము వేపు చూస్తా, 'ఇందులో మా వాళ్లలో ఎవరు దిగుతారో మరి?' అనుకుంటా ఆ గెస్ట్ హౌస్ ముందు పెంచిన పూలమొక్కల మధ్యలోకెళ్లి కనిపించే కొండల్ని చూస్తున్నాను.

గత కాలంలో వనకన్యలందరూ కలతిరిగేసి బోల్డు అందాల్ని వదిలేసెళ్లినట్టుందా లోయ. ఏ పక్కకి చూసినా నిశ్శబ్దమే. అసలు నిశ్శబ్దం అన్నది ఇక్కడే పుట్టి మిగతా ప్రపంచంలోకి పాకడానికెళ్లిందా?

అసలే పొద్దుట్నుంచి గజగజలాడిస్తున్న చలి పొద్దోవడం మొదలెట్టేక మరింత పెరిగిపోయింది. నా దగ్గరకొచ్చిన బొజ్జన్న, "ఆ మూల చలి మంటేస్తున్నాను సారు... రండ్రండి," అంటుంటే పైన చొక్కాలేని ఆ బొజ్జన్న చిన్ని మనవడు వాళ్ల తాత వెనకాల కల తిరుగుతా పుల్లముక్కలందిస్తున్నాడు.

వాళ్లనే చూస్తా వెళ్లి అక్కడ కూర్చున్నానో లేదో పైకి లేచిన మంటరంగు చిన్నప్పుడు మా ఊరి గుడ్డి పట్టాభి కిళ్లీ కొట్లో తాగిన గోల్డ్‌స్పాట్ కూల్‌డ్రింక్ రంగులాగుంది. వణుకుతా కాల్తున్న ఆ మంటల్ని చూస్తా అవి చేస్తున్న చప్పుళ్లను వింటుంటే కొండూరి రామరాజు హైకూ గుర్తుకొస్తుంది. ...ఈ మంటలకి ఎన్ని నాలుకలు! అన్నింటిదీ ఒకే మాట 'చిటాపటా.'

కళ్లతో చూసింది చూసినట్టు రాయటమంటే ఇదే. అసలుకొస్తే చూడ్డం వేరు, ఆ చూసింది కాయితం మీద పెట్టటం వేరు. మావోడు చూసింది చూసినట్టు కవిత్వం రాయగలడు అనుకుంటుండగానే చీకటి పడిపోయింది. అది చిక్కబడిపోవడం, చలి రెచ్చిపోవడం, మంట ఆరిపోవడం అన్నీ గబగబా జరిగిపోతుంటే లేచి లోపలకొచ్చేసేను.

కిటికీ తలుపు తీస్తుంటే రూమ్ హీటర్ పట్టుకొచ్చిన బొజ్జన్న కేబుల్ ప్లగ్‌కు పెట్టి ఆన్ చేసేడు.

అయినాసరే రగ్గు కప్పుకుని మంచంమీద కూర్చున్న నేను రెండు రోజుల్లో మొదలెట్టబోయే షూటింగ్ స్క్రిప్ట్ తీసేను.

మనుషుల్ని అమాంతంగా చంపేసే ఆ దుర్మార్గుడయిన బెనర్జీ భార్య అయిన ఉష ఈ కథకి నాయిక. అలాంటి హంతకుడితో ఈ అందగత్తెకి ఆల్ రెడీ పెళ్లైపోయిందంటే రేపు చూసే జనం భరిస్తారా? అందులోకీ ఇప్పుడు పాపులరైన స్టార్ భానుప్రియకి ఎవరో విలన్తో పెళ్లి... ఈ లోయలో మొట్టమొదటిసారి నాకు పుట్టిన డౌటు.

ఇదే పట్టుకుని ఆలోచిస్తుంటే కాసేపు సుంకర మెట్ట అవతల గాలి కొండంత పెద్దదైపోయిన నా డౌట్ ఈ చలిలో సైతం నన్ను పీడించడం మొదలెట్టింది..

ఒళ్లంతా వేడెక్కడంతో ఒంటిమీదున్న రగ్గుని

దూరంగా విసిరేసేను. సరిగ్గా తొమ్మిదింటికి ప్రొడక్షన్ అసిస్టెంటయిన కాంజివరం తెచ్చిన భోజనాన్ని వెనక్కి పట్టుకుపొమ్మన్నాక తలుపులు తెరిచి బయటకొస్తే చిక్కటి చీకటి. కుడిపక్కకి చూస్తే కనిపిస్తున్న ఆ అరకు కుగ్రామంలో అక్కడక్కడా దీపాలు. అలికిడన్నది లేదు. ఒక్క నేను తప్ప ఇంకెవరూ లేరక్కడ.

లోపలికెళ్లి టేప్‌రికార్డర్ ఆన్ చేస్తే ఈ సినిమాకి వేటూరి రాసిన ఇళయరాజా పాట, 'ఆవేశమంతా ఆలాపనేలే...' అంటా బాలూగారు పాడ్తుంటే అన్నీ మర్చిపోయిన నాకు ఈ ఒక్క పాట చాలు ఈ సినిమా ఆడ్డానికి అని అనిపిస్తుంది.

దాంతో... నాలో కమ్ముకున్న వేడి మొత్తం పారి పోవడంతో అప్పుడు మొదలైంది చలి. మళ్లీ లోపలికెళ్లి కుప్పలా పడున్న ఆ దళసరి నల్లటి రగ్గు కప్పుకు పడు కున్నాను.

కాసేపటికి మొదలైంది ఆకలి.

ఈ రాత్రిపూట ఊరికి దూరంగా ఉన్న ఇక్కడ ఇంకేం దొరకదని తెల్సి ఆ పాటలు మొత్తం పెట్టుకు వింటా కడుపు నింపుకుని చివర్లో చల్లటి ఇగణం (మా అమ్మపదం ఇది) లాంటి మంచినీళ్లు తాగేసి పడుకున్నాను.

*

మర్నాడు పొద్దుట ఆ జిల్లా పరిషత్తు గెస్ట్‌హౌస్ ముందాగిన కారులోంచి దిగిన రఘు, "ఇవ్వేళ ఎటెళ్దాం? అలా పాడేరు వెళ్దామా?" అన్నాడు.

"సరే," అన్నాక ముందుసీట్లో కూర్చున్న ఆ రైల్వే ఎంప్లాయీ, సినిమా పిచ్చోడూ అయిన ఆ పట్నాయక్‌తో వెళ్లాల్సిన దారి చెప్పేక కదిలింది కారు.

ఎండపల్లి వలస, అరకు గ్రామం దాటేక ఎడం పక్కకి తిరుగుతుంటే తల వెనక్కి తిప్పిన పట్నాయక్, "తెలుసుగదా తిన్నగా వెళ్తే ఒరిస్సా వచ్చేస్తుంది. దీన్ని జైపూర్ జంక్షన్ అంటారు..."

తెల్సన్నాను.

ముందుకెళ్లిందో లేదో రైలుగేటు పడిపోవడంతో ఆగిపోయింది మా కారు.

దిగిన మేం, "గేటు తెరిచేక రండి," అంటా మూసిన గేటు ఇనప యాంగ్లర్ కిందికి దూరి, పట్టాలు దాటుకుంటా నడుస్తుంటే ఏ పక్కకి చూసినా



సౌందర్యమే. మంచు తెరల్తో నిండిపోయుంది. పైనించి దేవుడు చల్లిన బంగారపు వర్షంలాగ ఎకరాల నేలమీద పూస్తున్న ఒలిసిపూల పంటలు, వాటి మధ్యలో పెద్దపెద్ద పనసచెట్లు, కొండల మధ్యలో ఎక్కడో ఎర్రటి బంగాళాపెంకుల్తో వేసిన చిన్న చిన్న ఇళ్లు... రెప్ప ముయ్యబుద్ధవ్వటంలేదు.

ముందుకి నడుస్తుంటే పెద్ద సిమెంటు బ్రిడ్జి, దాని కింది నించి ప్రవహిస్తున్న నీలం నీళ్లని చూస్తా ఉండిపోయేం.

పచ్చదనం మధ్యలోంచి పరుగెట్టుకుంటా వస్తున్న ఆ గూడ్సుబండెళ్లాక గేటు తెరుచుకోడంతో పట్టాల్ని క్రాస్ చేసుకుంటా వచ్చిన కారు మా ముందాగింది.

కూర్చున్నాక, "కొత్త ప్లేసుకదా రాత్రి నిద్రపట్టక ఈ ఆలాపనలో పాటలన్నీ విన్నాను," అన్నాడు రఘు.

"నేను పట్టాక కూడా విన్నాను," అన్నాను.

అర్థంగాని ఆ రఘు, 'అలపైటలేసే సెలపాట విన్నా... గిరివీణ మీటే జలపాతమన్నా...' అచ్చం ఇక్కడికొచ్చి ఈ అరకు మొత్తం చూసినట్టే రాశారయ్యా వేటూరిగారు," అన్నాడు.

"ఈ సినిమా సరేగానీ రఘూ ఇంకా రిలీజ్ కాకుండా ఉండిపోయినో సినిమాకి ఆయన రాసిన ఒక పాట నాకెప్పుడూ గుర్తుకొస్తది," అన్నాను.

"ఏ సందర్భంమీద రాసేరు?"అడిగేడు రఘు.

"ప్రేమలో ఉన్న ఒక హిందూ ముస్లిం జంట మీద."

"చెప్పు," అన్నాడు.

నీవు వారణ... నేను అసి
వలచి వచ్చిన ప్రేయసి
అనురాగం మన మతము
ఇది అసిధారా వ్రతము
స్వర్గాదపీ గరీయసీ
ప్రేమే కదా వారణాసి...

అంటా ఆగేను.

"వారణ... అసి అన్న రెండు నదులు కలిస్తే వారణాసి. ఆ ఒడ్డునున్న ముస్లిం అబ్బాయీ, ఈ ఒడ్డునున్న హిందూ అమ్మాయీ వచ్చి కలుసుకునే టైములో ఈ పాట కదా?" అన్నాడు రఘు.

"ఔననుకుంటాను. ఇదంతా ఇంతకుముందు నేను నీకు చెప్పేసినట్టు ఇప్పుడు గుర్తొస్తుంది," అన్నాను.

"అవును. కరక్టే. ముందే చెప్పావు గాబట్టే మాటాడుతున్నాను. మరి ఆ వారణాసి, భక్త కబీరు గురించి తెల్సినోళ్లకి తప్ప మిగతా అందరికీ అందదు గదా ఈ పాట?" అంటుండగా చాపరాయి దగ్గరాగింది కారు.

ఆ ఎడంపక్క నేలకి బదులు తుంగచాపలాగ పరుచుకుపోయున్న చాలా పెద్దరాయి. అందుకేనా దానికీ పేరొచ్చిందేమో! దిగి కింద కెళ్తే కొండలూ వాగుల మధ్యలోంచొస్తున్న నీళ్లు, రాళ్ల మధ్యలోంచి చాలా ఫోర్స్‌గా వెళ్తున్నాయి. ఎడంపక్కకి తొంగిచూస్తే పెద్ద సొరంగంలాగ చీకటిగా ఉంది.

'టూరిస్టులొస్తున్న ఆ ప్రదేశం మనకి పనికి రాదు,' అనిపించడంతో పైకెక్కి కార్లో కూర్చున్నామో లేదో ముందుకి కదిలింది మరి.

కించుమండ, రంగశీల, హుకుంపేట దాటేక, "కొంచెం ముందుకెళ్లి కుడిపక్కకి తిరిగితే మత్స్య గుండం వస్తది సార్," అన్నాడు పట్నాయక్.

"ఏముంటది ఆ మత్స్యగుండంలో?" అన్నాడు రఘు.

"అక్కడున్న చిన్నచిన్న నీటిగుంటల్లో ఉండే చేపల ముక్కులకి కాడలు కుట్టి ఉంటాయి. అవి అమ్మవార్లతో సమానం. వెళ్లి దణ్ణంపెట్టుకునొద్దామా?" అన్నాడు.

"ఇంకోసారెళ్దాంలే ముందుకెళ్లండి," అన్నాడు రఘు

చింతలవీధి, తలార్సింగి దాటేక వచ్చే ఆ ప్రాంతానికి సెంటరైన పాడేరు జంక్షనొచ్చింది. కారాపించిన పట్నాయక్, "ఇక్కడ్నించెక్కడికెళ్దాం?" అన్నాడు.

# ఆకాశమంత<br>ఆలాపనైతే<br>ఏదలయలో...




"కొత్తపల్లి జంక్షన్ లోపల అడవిలో వాటర్‌ఫాల్స్ ఉంటాయట గదా?" అన్నాను.

లంబసింగి, చింతపల్లి వేపెళ్లి ఆ ఘాట్‌రోడ్‌లో ముందుకి కదిలిన కారు, ముప్పై కిలోమీటర్ల తర్వాత ఆ ముసలి మామిడిచెట్టు నీడలో ఆగింది.

దిగిన మమ్మల్ని నడిపించుకుంటా ఆ దారి పక్కనే కొండమీదున్న కాఫీ తోటల్లోకి తీసుకెళ్తే, ఎక్కువ చీకటుండి అక్కడక్కడా మాత్రం వెలుగున్న ఆ అడివిలో నడుస్తుంటే మమ్మల్ని చూసి ఎండుటాకుల మీంచి చెట్ల కొమ్మలెక్కుతున్న కోతులు, 'కీర్ బార్' మంటా మాటాడుకుంటున్నాయి.

లోపలికెళ్తున్నాం. ఆ వెలుగు చీకట్లలో ఎత్తైన బండలమీంచి పెద్ద చప్పుళ్లు చేస్తా ప్రవహిస్తున్న నీళ్లు.

"వీటిని కొత్తపల్లి జలపాతాలంటారు," అన్నాడు పట్నాయక్.

చాలా గొప్పగా నచ్చేసిన ఆ ప్రాంతాన్ని చూస్తా, 'శివుడు ఉష పాదాల్ని ముద్దుపెట్టుకునే సీను ఇక్కడ తీద్దాం,' అని ఫిక్సైపోయి, అదేమాట రఘుతో అన్నాను.

చప్పుళ్లొస్తున్న ఆ జలపాతాల దగ్గర చాలాసేపు కూర్చున్నాక బయటి కొచ్చి కారెక్కిన మేం ఆ పాడేరు జంక్షన్లో ఉన్న గంపరాయి లక్ష్మి హోటల్లో చేపల పులుసు అన్నం తిన్నాక, "కుడిపక్కకెళ్తే కందమామిడీ, మినుములూరూ వస్తాయి వెళ్దామా?" అన్నాడు పట్నాయక్.

"వద్దు ఈవేల్టికి వెనక్కెళ్లిపోదాం," అంటా ఆ వాటర్ ఫాల్స్ లొకేషన్స్‌నే తల్చుకుంటున్నాను. మధ్యాహ్నం దాటెయ్యడంతో కాస్తున్న ఎండలోంచే చలిగాలి కలగలుస్తుంది.

హాయిని అనుభవిస్తా ఆ అరకులోయలోకొచ్చేక, "రేపెక్కడెక్కడ తిరగాలో ఇప్పుడే మాటాడేసుకుంటే కాస్త సులువుగా ఉంటుంది నాకు," అన్నాడు పట్నాయక్.

"సరే," అంటా రఘు దిగిన ఆ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో కాసేపు డిస్కస్ చేసి బయటికొచ్చి చూస్తే రాత్రయిపోయింది.

కారెక్కేను.

ఊరి చివర మెట్టమీద ఏకాంతంగా ఉన్న ఆ జిల్లా పరిషత్ గెస్ట్‌హౌస్ ముందు దిగిన నేను లోపలి కెళ్తా నా పక్కరూమ్‌లో స్టే చెయ్యడానికి అప్పుడే ఆగిన కారులోంచి దిగుతున్న మనిషిని చూస్తున్నాను. ఎవరంటే...

ఈ సినిమాలో కథానాయికైన భానుప్రియ.

*

'చాలా రాత్రయిందిగదా, ఇప్పుడాళ్ల సామానులారూమ్‌లో సర్దుకుంటా ఉంటారు. ఇప్పుడెందుకూ పొద్దుటే వెళ్లి పలకరిద్దాంలే,' అనుకుని గదిలోకెళ్లి పడుకున్నాను.

మర్నాడు తెల్లవారుఝామునే వచ్చేసి తలుపులు బాదినా పట్నాయక్, "రాత్రి మీరు చెప్పిందాని ప్రకారం పొద్దుటే బయల్దేరిపోడం బెటరని వచ్చేసేను. రఘు గారు కార్లో నిద్రోతున్నారు. రేపట్నుంచి షూటింగంట గదా?" అన్నాడు.

బయల్దేరిన మేం సుంకరమెట్ట వెళ్లేటప్పటికి బాగా తెల్లారిపోయింది. ఆ చర్చి వెనకాలున్న కాలి బాటలో కొంత దూరం నడిచెళ్లి కనిపిస్తున్న లోయల్ని చూస్తుంటే ఎంత బాగుందీ వాతావరణం అనిపించింది.

థ్రిల్లవుతున్న రఘు తన కెమెరాతో ఫొటోలు తీస్తున్నాడు. అక్కడ్నించి వెనక్కొచ్చి మళ్లీ ఘాటీ ఎక్కిన మేం గాలికొండ కిందున్న ఆ చిన్ని ఆంజనేయస్వామి గుడి దగ్గరాగేం.

పూజారులెవరూ ఉండరంట. ఇప్పుడు దాటొచ్చిన ఆ సుంకరమెట్ట ఊరి గిరిజన్ల మనిషొక డొచ్చి పూజ లాంటిది చేసి మనలాంటోళ్లు దణ్ణం పెట్టుకుని డిబ్బీలో వేసిన డబ్బులు నొల్లుకునెళ్లి పోతాడంట.

చాలా ఎత్తైన ఆ కొండని చూస్తా, "దీనికసలు గాలికొండ అన్న పేరెందుకొచ్చిందో!" అన్నాడు రఘు.

"ఈ దండకారణ్యంలో ఇంత ఎత్తైన కొండ ఇంకోటి లేదు. ఎప్పుడూ గాలి బాగా వీస్తుందని ఆ పేరొచ్చిందంట," అన్నాడు పట్నాయక్.

ఫొటోలు తీస్తున్న రఘుతో క్లైమాక్స్ షాట్స్ కొన్ని ఈ కొండ పైకెక్కి తీద్దామన్నాను.

ముందుకు కదుల్తుంటే, "ఈ కొండల్లో శిమిలిగూడ అన్న పేరుగల స్టేషనుంది. ఇండియా మొత్తం మీద ఎత్తైన బ్రాడ్‌గేజ్ స్టేషన్ అదే," అన్నాడు పట్నాయక్.

అనంతగిరిలో శంకరవిలాస్ అని చిన్ని హోటలు ఉంది. దాంట్లో టిఫిను చేస్తున్నప్పుడు తెల్సింది వాళ్లు ఎప్పుడో ఇక్కడికొచ్చి స్థిరపడిపోయిన తమిళోళ్లని. సాంబారేస్తున్న ఆవిడ్ని తమిళంలో పలకరిస్తే చాలా సంబరపడిపోయిందా మనిషి.

ఇంట్లో వాళ్లంతా వచ్చేసి మా చుట్టూ మూగిపోయేరు. ఆ మధ్య తమిళనాడులో కరూర్ దగ్గరున్న వాళ్ల సొంతూరు వెళితే ఎవరూ గుర్తుపట్టలేని పరిస్థితంట వాళ్లది. ఊళ్లో వాళ్లెరిగినోళ్లంతా చనిపోయేరు. కొత్త తరానికి వీళ్ల గురించసలు తెలీదు. దాంతో అదోలాగైపోయిన మనసుల్తో వెనక్కొచ్చేసేరు. అది చెపుతా కారుదాకా సాగనంపేరు మమ్మల్ని.

ఆ వూరు దాటి ముందుకెళ్తుంటే త్రైడ గ్రామానికి ముందు తగిలే ఆ డముకు అనే గ్రామం దగ్గర కారాపమని చాలా కష్టపడుతా కిందకి దిగేం. ఓ పక్క చలిగా ఉన్నా ఎండ బానే తగుల్తుంది. తక్కువ చప్పుడుతో చేస్తున్న వాటర్ ఫాల్స్, పేరులేని రంగురంగుల పూలు అదంతా చూస్తున్న రఘు, "కిందికి దిగడం కొంచెం కష్టమేగానీ సొంగేదన్నా ప్లాన్ చేసుకోవచ్చిక్కడ," అంటా ఫొటోలు తీస్తుంటే, "నాకూ అదే అనిపించింది. వై.విజయ, హీరో మోహన్ల మధ్య 'ప్రియతమ తమ సంగీతం' అనే పాటుందిగదా దాన్నిక్కడ చేస్తే బాగుంటదనిపిస్తుంది," అన్నాను. గజిబిజిగా ఉన్న రాళ్ల మధ్య దూకుతా నడుస్తున్న రఘు బానే ఉంటదన్నట్టు తలూపేడు.

*శీతాకాలపు సూర్యుడు*
*గుర్రం మీద నా నీడ*
*గడ్డకట్టింది*

అన్న బషో హైకూ గుర్తుకొస్తుంటే దాన్నే తల్చుకుంటూ పేరులేని రంగుల పూలమొక్కల మధ్య నడుస్తుంటే అదే హైజెన్ రాసిన ఇంకో హైకూ గుర్తుకొచ్చింది.

*పూలమొక్కల రంగు తగిలి*
*నా దుస్తులు కూడా*
*పూల తీగలైనాయి.*

*

వెనక్కొచ్చిన మేం మలయగూడా జంక్షన్నించి లోపలి కెళితే బొర్రా ఊరొచ్చింది.

"ఇక్కడ గుహలు చాలా ఫేమస్. వెళదామా?" అన్నాడు పట్నాయక్‌గారు.

వద్దంటా ఆ రైల్వేస్టేషన్లో కెళ్లేను.

ఒంటరిగా జనంలేని ఆ బొర్రా గుహలు స్టేషన్లో తిరుగుతున్న నాకు ఈ సినిమాల్లో రైల్వే స్టేషన్లో జరిగే సీన్లన్నీ గుర్తుకొస్తున్నాయి. అప్పుడే నా దగ్గరకొచ్చిన రఘుతో ఇదే చెబితే, "బాగుందిగానీ ఆ అరకు స్టేషన్

ఎదురుగా ఆ వేలీ కొండలు ఉన్నట్టు ఇక్కడ లేవు. పైగా బోల్డన్ని ప్రొడక్షన్ ప్రాబ్లమ్సుండొచ్చు," అన్నాడు.

ఆలోచిస్తున్న నాకు ఇతను చెప్పింది చాలా సబబుగా ఉన్నట్టనిపించింది. భోజనానికి టైమయ్యే టప్పటికి ఆ బొర్రా ఊరికి ఎడం పక్కనున్న ఆ చిన్ని హోటలుకి తీసుకెళ్లాడు పట్నాయక్.

తల్లీ, కూతురూ. వాళ్లే వంట చేస్తారు. గుట్ట మీదున్న ఆపాక ముందుకెళ్లిన మమ్మల్ని, "రండి బాబూ రండి," అంటా లోపలికి తీసుకెళ్లిందా తల్లి. మేం కూర్చున్న ఆ చిన్ని బల్లకి ముందున్న కొంచెం ఎత్తైన ఆ తుమ్మచెక్క బల్ల మీద అరిటాకులేసి వడ్డిస్తుంటే ఎంతో ఇష్టంగా తింటున్నాం. ఇంతా అంతా గానంత రుచి, వాళ్ల ప్రేమ కలగల్సిన రుచి.

*

జైపూర్ జంక్షన్నుంచి ఎడంపక్కకి తిరిగేక కనిపించే ఆ రైలు గేటు దగ్గర కారు ఆగగానే దిగేను. నడుచుకుంటూ ఆ పొడుగాటి పట్టాల మీంచి ఫర్లాంగు దూరం వెళ్లేక, అలా కుడిపక్కకి తిరిగి నడుస్తున్నాను. దూరంగా ఆ కొండల వరస దగ్గర్లో ఒలిసిపూల తోటలు, మధ్య మధ్యలో పచ్చటి పైర్లూ, వాటన్నింటికంటే ముందు తెల్లటి నీళ్లు ప్రవహిస్తున్న సన్నటి ఏరు. అదంతా చూస్తున్న నేను, 'ఇవాళ షూట్ మొదలయ్యేది ఇక్కడే,' అనుకుంటూ దూరంగా ఆగిన వాహనాల్లోంచి దిగుతున్న యూనిట్ జనాన్ని ఇక్కడకి రమ్మంటా నా భుజమ్మీది నేప్‌కిన్ ఊపాను.

ఇప్పుడు చేసే సీన్లో చేసే భానుప్రియ, మంగళ ఉన్నారు. పచ్చటి ఆ సౌందర్యానికి కాంట్రాస్ట్‌గా చారల బోర్డరుతో ఉన్న ఎర్ర చీర కట్టుకునుందా భానుప్రియ గారు.

ఆ ప్రకృతి చూసి పరవశించిపోతున్న ఉష (అదే భానుప్రియ) "కనిపించే ఆ శిఖరాలమీద నాట్యం చెయ్యాలని ఉంది," అంది.

"బావుందిగానీ ఉషా... ఆ మనిషి ఆలాపన విని రైలు దిగిపోయావుగదా! అతన్ని చూడాలని అనిపించడం లేదా?" అనడిగిందా మంగళ.

నవ్వేసిన ఆ ఉష, "అతని గొంతు పదేపదే వినాలనిపిస్తుందంతే," అంటే అదోలాగైపోయిన మంగళ, "జీవితంలో ఎవర్నీ ప్రేమించవా ఉషా నువ్వు?" అంది.

"నిన్ను ప్రేమిస్తున్నానుగదా మంగళా," అంటా నవ్వింది ఉష.

"ఏదీ ఇంకోసారి చెప్పు?" అంటూ తన చేతిలో మినీ టేప్ రికార్డర్‌లో రికార్డింగ్ బటన్ నొక్కేటప్పటికి, "ప్రేమిస్తున్నాను," అన్నమాట చాలా సీరియస్‌గా చెప్పినా ఉష మాటలు రికార్డయ్యాయి.

ఈ సీన్ షూట్ జరుగుతుంది. మబ్బుల్లో ఉండిపోయిన సూర్యుడు బయటికి రావడంలేదు. ఈలోగా పరుగెట్టు కుంటా నా దగ్గరకొచ్చినా బీపిఎన్ పట్నాయక్. "సార్! ఒన్ డబ్ల్యుకె పాసింజరు బొడ్డవర స్టేషన్ దాటేసింది. మనం తొందరగా స్టేషన్లోకెళ్లిపోదాం," అన్నాడు.

అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటేశ్వర్రావుని పిలిస్తే, "వేసుకున్న షెడ్యూలు ప్రకారం మిగతా ఆర్టిస్టులంతా అరకుస్టేషన్లో ఉన్నారు," అన్నాడు. ప్రొడక్షన్ మేనేజర్లయిన రవణమూర్తినీ, చంద్రమోహన్నీ పిలిస్తే, "ఈ





ఇళయరాజా
ఈ ప్రపంచంలో
ఎనిమిదో వింత

text, design:

లాస్ట్ షాట్‌కి కావల్సినోళ్లని తప్ప మిగతా జనాన్ని స్టేషన్‌కి పంపించేసేం," అన్నారు.

ఆ లాస్ట్ షాట్ తీసేసేక మరి పరుగోపరుగు.

సరిగ్గా పది నిమిషాల్లో మొత్తం జనం అరకు రైల్వేస్టేషన్లో గుమిగూడిపోయాక రఘుని పిల్చి, "నిశ్శబ్దమైన ఈ స్టేషన్లో రైలాగిందో లేదో ఈ కొండ ల్లోంచి ఒక ఆలాపన వినిపిస్తుంది. అది విని చాలా థ్రిల్లయిపోయిన ఉష, తన ఫ్రెండ్ మంగళతోపాటు ప్లాట్‌ఫారం మీదికి దిగిపోతుంది," అన్నాను.

విన్న రఘు ఆ పట్నాయక్ వేపు తిరిగి, "ఈ స్టేషన్‌లో ఎంతసేపు ఆగుతుందండీ ఆ పాసింజరూ?" అన్నాడు.

"ఐదు నిమిషాలు మించి ఆగదు సార్... కానీ, మనం ఒక ఇరవై నిమిషాలు ఆపే ప్రయత్నం చేద్దాం," అన్నాడు.

"సరే, ముందు కంపార్ట్‌మెంట్ లోపల ఆ అమ్మాయి తొంగిచూడ్డానికి విండో కూడా కంపో జయ్యేలా షాట్ పెట్టేద్దాం," అని కెమెరా అసిస్టెంట్ రత్నవేలుని పిల్చి లెన్స్ చెప్పి, మెయిన్ అసిస్టెంటు సుబ్బారావుతో లైట్లు చెక్ చేసుకోమన్నాడు.

బొర్రాగుహలూ, శిమిలిగూడా దాటేసినా ఒన్ డబ్ల్యు కె పాసింజరు ఈ అరకు ప్లాట్‌ఫారమ్మీది కొచ్చిందో లేదో దానికున్న ఆరు కంపార్టుమెంట్స్‌లో ఒకటి చూసుకుని దూరిపోయాం. అందులో కూర్చున్న కిరండోలు పాసింజర్లని కాసేపు బయట నిలబడమని గబగబా లోపలి షాట్స్ తీసేసుకుని బయటికొచ్చేసి వాళ్లిద్దరూ కంపార్ట్‌మెంట్లోంచి దిగే షాట్ కూడా తీసేస్తుంటే మా దగ్గరకొచ్చిన టి.టి.ఈ, "ఇంకా ఎంతసేపు?" అంటున్నాడు.

నవ్వేసిన నేను, "మీరు పచ్చజెండా ఊపె య్యొచ్చు," అన్నాను.

రైలెళ్లిపోయాక ఆ ఇద్దరాడాళ్లూ మాటాడు కుంటుంటే టిక్కెట్టిమ్మంటూ వచ్చాడు స్టేషను మాష్టారు.

"లేదు. రాత్రి కదులుతున్న బండెక్కేసేం," అంది మంగళ.

"అయితే ఫైన్ కట్టండి," అన్నాడు.

డబ్బుల్లేక వీళ్లు గుడ్లు తేలేస్తున్నారు. ఇదిలా జరుగుతుండగా కూలీలు పట్టాలమీదున్న ఆ ట్రాలీని తోస్తుంటే దాంట్లో కూర్చున్న సి.డబ్ల్యు.ఇ. భీమ శంకరంగారు వాళ్లముందుకొచ్చాగి జరుగుతున్న గొడవంతా చూసి, "ఫైన్ డబ్బులు నేను కడతాను," అన్నారు.

ఆ తర్వాత ఇద్దరు ఆడోళ్లవేపు తిరిగి, "ఈ లోయలో ఎక్కడికెళ్లాలమ్మా మీరు?" అన్నారు.

ఈ ఊళ్లో ఎవరూ లేని మాకు ఎక్కడికెళ్లాలో తెలీదు అంటే, "మా ఇంటికి రండమ్మా," అన్నారా భీమశంకరం.

"మీ ఇంటికా," ఆలోచిస్తున్నారాళ్లు.

స్టేషన్లో టీ అమ్మే కాసులమ్మ వాళ్లిద్దరి మధ్య లోకీ వచ్చి, "మీలాగ రైలు దిగిపోయినోళ్లని వారింటికి తీసుకెళ్లడం మా సారుకి అలవాటే. ...పదండమ్మా," అంది. ఇదీ ఇప్పుడు తీయాల్సిన మిగిలిన సీను.

ట్రాలీ స్టేషన్లోకొచ్చే షాట్ గురించాలోచిస్తున్న నా దగ్గరకొచ్చినా అసిస్టెంటు డైరెక్టరు, "ఇవేళ ట్రాలీ దొరకడం కష్టం. అది అక్కడెక్కడో ఉన్న అరవై నాలుగో టన్నెల్లో బ్లాకై పోయిందంట సార్," అన్నాడు.

అది లేకుండా షాట్ పెట్టాక సాయంత్రానికి మొత్తం సీను అవ్వగొట్టేం. నా దగ్గరకొచ్చిన అసోసి యేట్ డైరెక్టరు, "రాత్రికి కూడా ఒక సీనుందండి," అన్నాడు.

"షూటింగ్ ఫస్ట్ డే ఇన్ని సీన్లు ప్లాన్ చేశారేంటీ?" అన్నాను.

"మనకి క్వార్టర్స్ ఇచ్చే ఆ జగన్నాథంగారింటికి ఎవరో చుట్టాలొస్తారంట రేపట్నుంచి," అన్నాడా అసోసియేట్.

సాయంత్రం టిఫిన్ బ్రేక్ టైమ్‌లో ఎత్తులేని ఆ కొండమీద దూరందూరంగా ఉన్న ఆ రైల్వే క్వార్టర్స్ మధ్య తిరుగుతుంటే అక్కడో మనిషి కనిపిస్తున్నాడు. రంగురంగుల బట్టలు బయట ఆరేసున్నాయి. లోపల చేస్తున్న వంటల వాసన ముక్కులకి తగుల్తుంది. ఎత్తులో ఉండటంవల్ల ఆ క్వార్టర్స్ వెనకాల కొండలూ,

గుట్టలూ మధ్యమధ్యలో కనిపించే ఆ పదేసి చిన్న చిన్న పెంకుటిళ్ల ముందు అప్పుడే వెలిగించిన దీపాలు. కలతిరుగుతున్న నాకు దగ్గర్లో ఒక మైదానం కనిపించింది.

నా వంక చూస్తున్నాడు. చీకటిని చీల్చుకుని అతని చూపులు నన్ను పరీక్షిస్తున్నాయి. వెతుకుతున్నాయి. అర్థం చేసుకుంటున్నాయి. అతని నిశ్వాసం, అతని నిశ్శబ్దం, అతని అడుగుల తొందర, అతని చేతుల ఊపులన్నీ మాటాడుతున్నాయి. నా తల తిరుగుతోంది. అలసట వదలక నా కళ్లు మూతలు పడుతున్నాయి. నా హృదయం ఇంక బాధపడలేనని మూల్గుతోంది. నా అడుగులు తూలుతున్నాయి...

చీకటి చిక్కబడుతుంది. గుర్తొస్తున్న ఆ చలం వర్ణనల్ని ముందుపడ్తున్న జుట్టులా వెనక్కి తోసి షూటింగ్‌కి మాకిచ్చిన ఆ జగన్నాథంగారి క్వార్టర్స్ వేపెళ్తుంటే అక్కడక్కడ కలతిరుగుతున్నారు మా జనం. ఈ షెడ్యూల్లో కలిసి ప్రేమించుకోడం మొదలెట్టేరు రఘుగారి ఆపరేటివ్ కెమెరామెన్ సుబ్బారావూ, డాన్స్ అసిస్టెంట్ శ్రీపద్మ. రైల్వే గెస్ట్‌హౌస్ దగ్గరున్న ఆ చింత చెట్టుకింద నిలబడి మాటాడుకుంటున్నారు. అప్పుడే దిగిన స్లోమోషన్ కెమెరా అసిస్టెంట్ కమలకణ్ణన్ ఆ క్వార్టర్స్ గోడ దగ్గర నిలబడి సిగరెట్ కాలుస్తున్నాడు.

నా దగ్గరకొచ్చిన రఘు సీనేంటంటే చెప్పడం మొదలెట్టేను.

ఎప్పుడు దేన్ని చూసి ఆవేశానికి గుర్రై ఆ శివుడు పాడతాడో తెలీని వాళ్ల జనానికి, ఆనకో రేపో వెళ్లిపోబోతున్న ఆ ఉషని ఆపేసి ఇంకా లోయలోనే ఉంచేసే ప్రయత్నం చెయ్యాలి అంటూ కూడబలుక్కున్న ఆ ట్రాలీ పుల్లర్సూ, స్టేషను మాస్టర్ హేమసుందరూ, టీ అమ్మే కాసులమ్మ భీమశంకరంగారింటికొచ్చి చెప్పే ఆ సీను గురించి మాట్లాడేను.

"మరా శివుడు ఉష కళ్లలోకి చూస్తే ఆ కనుపాపల్లో, ఉష డాన్స్ కాస్ట్యూమ్స్‌తో కనపడే సీను ఎప్పుడు తీస్తున్నాం?" అన్నాడు రఘు.

"ఎల్లుండి...మాస్కు వేసి తియ్యడం కుదురుతుందా?" అన్నాను.

"కనుగుడ్లు కదా బేలెన్స్ తప్పొచ్చు. ఈ షాట్‌ని ఆప్టికల్స్‌కి ఇద్దాంలే... రా, ఫస్ట్ షాట్ చెబుదూగాని," అన్నాడు.

"ఆరు నాట్యాల్నీ కలిపి ఒకటి చేసి సాధన చెయ్యాలన్న తన జీవితాశయం నెరవేరాలంటే ఆ నాట్యాచార్యులైన దీక్షితులుగారి దగ్గరకి నేను వెళ్లి తీరాలి," అంది ఉష.

"నువ్వక్కడికెళ్లడం చాలా రిస్క్ ఆ వైజాగ్‌లో. ఆ బెనర్జీ కాపుకాసి ఉన్నాడు నీకోసం. పోనీ, మేమే వెళ్లి ఆయన్ని లోయలోకి తీసుకొస్తే?" అంది మంగళ.

"ఆ మహానుభావులు వాళ్ల ఆశ్రమం వదిలి ఇక్కడికొస్తారన్న నమ్మకం లేదు నాకు," అంది ఉష.

అంతసేపూ అదంతా విన్న ఆ పెద్దాయన భీమశంకరంగారు నెమ్మదిగా వాళ్లదగ్గరకొచ్చి, "మేం వెళ్లి వారిని బతిమాలో బామాలో ఈ అరకులోయలోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తాం అమ్మా," అన్నారు.

ఆలోచించిన ఉష 'అయితే సరే' అన్నట్టు తలూపింది.

రచయిత తనికెళ్ల భరణిగారు ఈ సీను మొత్తం ఆర్టిస్టులకి చదివి వినిపిస్తా సినిమా మొత్తమ్మీద, "నాకు పెద్దగా తెల్దు," అన్న ఒకే ఒక్క డైలాగు మాత్రం చెప్పే సీహెచ్. కృష్ణమూర్తిగారి డౌట్లు తీరుస్తున్నాడు.

అలా ఆ సీనయ్యేటప్పటికి బాగా రాత్రవడంతో సినిమా వాళ్లకెందుకిచ్చామా మా ఇల్లు? అంటా విసుక్కుంటున్నారా ఇంట్లో ఉండే జగన్నాథంగారి ఆడోళ్లు.

ఆ దీక్షితులుగార్ని తీసుకురావడానికి మంగళ, భీమశంకరంగారూ కలిసి రైలెక్కెళ్లే సీను. ఆర్టిస్టుల మధ్యకొచ్చి సీను చెప్తున్న భరణితో ఆ భీమశంకరం వేషమేసే జెవి. సోమయాజులుగారు, "అయితే సైలెంట్‌గా రైలెక్కడంతప్ప చెప్పడానికి నాకే డైలాగూ లేదా ఈ సీన్లో?" అంటున్నారు.

షాట్ పెట్టేసి రెడీగా ఉన్న మా దగ్గరకొచ్చినా పట్నాయక్‌తో, "ఇప్పుడు కిరండోలునించొచ్చే పాసింజరు పేరేంటీ?" అన్నాను.

"టూ డబ్ల్యు కె," అన్నాడు.

"నిన్న ఇటునించెళ్ళే ట్రైన్ని ఒన్ డబ్ల్యు కె అన్నారు?" అడిగేను.

"అవును. డబ్ల్యు అంటే వాల్తేరు. కె అంటే కిరండోలు. ఒన్ అంటే పైకెళ్ళడం, టూ అంటే కిందికి దిగడం," అంటా చెప్తుంటే అతన్ని దాటుకుంటా నేను కొన్న ఆ నల్లంచు తెల్లచీర కట్టుకున్న భానుప్రియ దగ్గరకెళ్ళి, "కట్టుకుంటే ఈ చీర బాగుంది," అన్నాను.

"అన్ని చీరలూ బాగున్నాయి. చాలా అవస్థలు పడి తిరిగారంట. మా కాస్ట్యూమరు చెప్పాడు," అంది.

"సినిమా అయిపోయాక ఈ చీర కావాలంటావా?" అడిగాను.

"మొత్తం సినిమా వీడియో కాసెట్టే కావాలి."

'సర్లే,' అన్నట్టు నవ్వి, "నేను అడిగిన ఆ క్రీమ్ ఎల్లో చీర సంపాదించలేకపోయేను," అన్నాను.

"అంత బాగుంటుందా ఆ కాంబినేషన్?" అడిగింది.

నవ్విన నేను, "నాకు," అన్నాక రైలు రావడం చూసి కెమెరా దగ్గరకి పరుగెట్టాను.

*

దీక్షితులుగార్ని తీసుకుని త్వరలో వస్తున్నట్టు హెడ్ ట్రాలీమాన్ రాళ్లపల్లి ఫోన్లో చెప్పిన భీమశంకరం గారు, "వారికోసం మన అరకులోయ మైదానంలో ఒక పర్ణశాల కట్టండి," అంటా ఆర్డరేసేరు.

దాంతో అంతా కలిసి ఆ రైలు పట్టాలకవతలున్న ఆ అందమైన మైదానంలో పర్ణశాల కడ్తుంటే వచ్చిన ఒక రైల్వే ఎంప్లాయి, "డ్యూటీ మానేసి ఏంటిదీ," అనేసి గొడవ చేస్తే వెళ్ళిపోయేరంతా. మిగిలిపోయిన ఉషా, శివుడు ఆ పర్ణశాల కట్టే ప్రయత్నంలో అవస్థ పడ్తుంటే దూరంగా ఉన్న పట్టాలమీంచి వచ్చే రైలూ, వెళ్లే రైలూ. రెండుమూడు రోజుల్నుంచి ఆ అందమైన మైదానంలో షూట్ చేస్తున్న ఈ సైలెంట్ సీన్ ఈ రోజుతో అయిపోతుంది.

ఈ రాత్రికి నల్లరంగు దళసరి ఆ చిన్న రగ్గు కప్పుకుని ఈ పర్ణశాలలో పడుకుంటే కొండలు దాటి లోయలు దాటి నన్ను తాకే ఆ చలిగాలుల్ని అనుభవిస్తుంటే ఎంత బాగుంటుందో... అను



కుంటున్న నేను ఆర్ట్ డైరెక్టర్ యాదుని పిల్చి ఐడియా చెప్పి, "రాత్రికి నేను పడుకునే ఏర్పాటుచెయ్యి," అన్నాను.

ఆర్ట్ డైరెక్టరే కాదు నాకు ఆత్మీయుడు కూడా అయిన యాదు నా పడక ఏర్పాటుచేసి కొబ్బరినార తాడుతో చూరుకి హరికేన్ లాంతరు కూడా వేలాడగట్టి వెలిగించేడు.

రాత్రవుతుంది. చలిగాలి పెరుగుతుంది. నా రూమ్కెళ్ళి తినేసొచ్చి పడుకున్న నామీద ఊగుతున్న ఆ లాంతరు కాంతి పడ్తుంది. ఊహించుకున్నట్టే చలిగాలి నేను కప్పుకున్న రగ్గుని తాకుతా లోపలికొచ్చే ప్రయత్నం చేస్తుంటే విసురుగా లోపలికొచ్చిన ఆ గాలికెరటం దెబ్బకి లాంతరు ఆరిపోయింది.

చిక్కటి చీకటి, చల్లటి చలిగాలి అనుభూతిని రమించడం తెల్సిన నేను ఆ పనిలో ఉండగా ఆ చీకట్లో ఇటుపక్కకొస్తున్న లాంతరు వెలుగు కనిపించింది.

ఇక్కడ మాయమైన లాంతరు వెలుగు అక్కడ ప్రత్యక్షమైందేంటీ? ఆ లాంతరుతోపాటు నడుస్తూ వస్తున్న కొంతమంది ఒక శవాన్ని మోసుకొస్తున్నారు.

అప్పుడు తెల్సింది. అందమైన మైదానం అని మేం అనుకుంటున్నది ఈ ఊరి శ్మశానం అంట.

శ్మశానం, శవాలు అంటే భయపడిపోయే నా గుండెలు అమాంతంగా ఆగిపోవాల్సిన పరిస్థితి.

ఐపోలేదింకా




* మెడికో శ్యామ్

# అనువాద కథ

"మీ కథ అనువదించడం సాధ్యం కాదు," అన్నాడు అతడు.

"ఏ కథ?" అన్నాను.

"ఏ కథ అని కాదు. ఏ కథైనా సరే," అన్నాడతను నవ్వుతూ.

నాకేం నవ్వు రాలేదు.

ఏం? ఎందుకు? ఎలా? ఇలా అన్ని ప్రశ్నలూ వచ్చేయి మనసులోకి.

కాని ఏ ప్రశ్నలూ రాలేదు పెదవి పైకి.

"మీ కథలు అనువాదానికి లొంగవు," అన్నాడు అతడేమళ్లీ, అదేదో ప్రశంసలాగ.

తనేమీ అనలేదు.

మళ్లీ మళ్లీ అవే మాటలు వినిపించసాగేయి.

మెల్లమెల్లగా అవేం నచ్చకపోవడం, నొప్పి నొప్పిగా అనిపించడం ప్రారంభమైంది.

చిమ్మచీకట్లు నెమ్మదిగా కమ్మేయో, ఒక్కసారిగా అలముకున్నాయోగాని, గదినిండా మదినిండా చీకటే చీకటి.

పొగమంచులోంచి చూస్తున్నట్టు. కేటరాక్ట్ కళ్లల్లోంచి చూస్తున్నట్టు మసకమసకగా కనిపిస్తోంది బతుకూ... భవిష్యత్తూ.

ఒక్కసారి బయటి వాతావరణంలో శిశిరం ముసిరినట్టు ఉంది. ఇంట్లో వంట్లో కూడా శిశిర కాలపు శీతలమే. ఏది దేనికి కారణమో తెలియదు మరి.

తనకి జీవితాన్నీ, పరిస్థితులనూ అనువదించుకోవడం రాలేదు. తనకణుగుణంగా అనువదించుకోవడం రాలేదు. అర్థం చేసుకోవడం రాలేదు.

చాతకాని అనువాదకులు అనుసృజన చేస్తారనే వాడు తను. అదికూడా తనకి చాతకాలేదు.

"అంత మొనగాడివైతే ధనవంతుడి వెందుకు కాలేదూ?" అన్నదట ఒక అమెరికన్ రచయిత్రి.

నా గురించేనా?

వెండికప్పులు తేవలసినవాడు వెళ్లి అప్పులు తెచ్చాడు.

పరాజితుడైన ప్రతిసారీ నేర్చుకుందాం అనేవాడు.

ఏమయిందా స్ఫూర్తి? ఆ వన్నె? ఆ తళుకు బెళుకు?

ఏమిటీ అసహాయత? ఒంటరితనం? నిస్తేజం. నీరసం.

ఇది శారీరకమా? మానసికమా?

ఈ విశాలసృష్టిలో ఒక్కడే మూల రచయిత. మిగతా అందరమూ అనువాదకులమే.

అనేకమంది అనువాదకులు చుట్టుముట్టి గోలగోలగా గొణుగుతున్నట్టు... గొణగొణ.

జీవితమంతా అదేపని చేసిన ఓ దద్దమ్మ, అసలు అనువాదం సాధ్యమేకాదంటున్నాడు. కవిత్వం విషయంలో అసలే కాదు అంటున్నాడు కొత్తవాళ్లకీ కుర్రవాళ్లకీ నేర్పరా నాయనా అంటే.

మరో స్వయంభూ ననుకునే ప్రబుద్ధుడు పదార్థమే ప్రధానమన్నట్టు సెలవిస్తున్నాడు. పదార్థము జడపదార్థము. భాషాతీత భావప్రకటనే సరియైన పరిభాష అని మరిచి.

ఎందరో మహామహులు వెలయించినట్టు ఒకోసారి పెద్దపెద్దవి కాదు, చిన్నచిన్న పదాలు ఇబ్బందిలో పడేస్తాయి.

ఇటాలో కాల్వినోకి పనిలేని ఉత్తరాంధ్ర మాండలీకం తగిలించేవాడొకడు- ఒక గుసగుస.

చెఖోవ్‌కి తూ.గో. యాస అతికించే వాడొకడు- మరో గుసగుస.

ఒమిషనా, కమిషనా ఏది ఘోరం? ఏది ఘోరాతి ఘోరం?

అనువాదం అనునాదం. అది హృదయంలో భాషలకతీతంగా ఇంకిపోయి, పొంగిపొరలి, వరలి వ్యాపించదా?

రచనల్లోని మెత్తని ఊహలనీ, వెచ్చని స్పందనలనీ అనువాదంలో అందించలేమా? గుండె గోడల్ని తడిమితట్టే, గుర్తుండిపోయే వాక్యాలు ప్రసరింపజేయలేమా?

చదవడం ఒక అనుభవమైతే, అన్ని అనుభవాల్లాగే ఎవరికివారు అనుభవించి, రచయిత చెప్పిన విషయాన్ని అర్థం చేసుకుని, చెప్పని/చెప్పలేని విషయాన్ని ఆస్వాదించడం సాధ్యం కాదా?

అనువాదకుడు మొట్టమొదట సహృదయుడూ, పిదప చదువరీ, కట్టకడపట భాషాంతరీకరణ చేయువాడూ కదా!

కాదా?!

అనువాదకుడు సర్వశక్తిమంతుడైపోయి రచయిత భావిభాగ్యవిధాతైనాడా?

మిగతా భాషల విషయం తెలీదుగానీ, మన విషయంలో అది నిజమే అన్పిస్తోంది.

తివాచీమీదకెలా చేరేనో నాకే తెలీదు.

లోపలా బయటా అంతా చీకటిలో ఒంటరిగా మౌనంగా రోదిస్తున్నాను.

ఆ రోదనలో వెక్కిళ్లలో వెచ్చని గాలి నా మొహానికి దగ్గరగా.

ఏక్వేరియం గోడల్లోంచి చూసినట్టుగా మకమక లాడుతూ తెల్లగా ఏదో రెండు కాళ్ల మీద నిలబడి నా మొహానికి దగ్గరగా నాలుకతో నాకుతూ.

ఒక్కసారి తెలివొచ్చింది.

ఎవరు?

ఇంకెవరు?

మా మిక్క: మనిషికి అత్యంత మిత్రుడు.

కొద్ది కొద్దిగా వెక్కుతున్నట్టు వాడి గొంతులోంచి వింత శబ్దం.

నాలో కదలిక రాగానే, ఒక్కసారి ఉత్సాహంగా ఎగురుతూ, తోక వేగంగా ఆడిస్తూ, జారుతున్న నా కన్నీళ్లని చప్పరిస్తూ

చెప్పక్కర్లేకుండానే చెప్పలేని భావావేశాల్ని నాలో జొనిపిస్తూ మిక్క.

తివాచీ మీద కూర్చుని తాపీగా నా చేయిని లాగి, నింపాదిగా ఒకటి విడిచి ఒకటి చేతుల్ని నిమురుతున్నట్టు.

అలా ఎంతసేపో!

ఒక్కసారి ఉబికి ఉబికి ఉప్పొంగిన దుఃఖం చల్లగా చల్లబడింది. దుఃఖాశ్రుబిందువులు ఆనంద బాష్పాలుగా మారేయి.

నే నొంటరిని కాననీ, నా భావాలని అర్థం చేసుకునే అనువదించుకోగలిగే అనువాదకులున్నారన్న ఆలోచనే అద్భుతంగా అనిపించింది.

సానుభూతి, కరుణ, దయా, నెనరూ, కూరిమీ ఈ పదాలేవీ తెలీని అమాయకప్రాణిలో ఏమీ తిరిగి ఆశించని అంత ప్రేమ ఎలా సాధ్యమయిందో!

నా మనసులోని వేదన ఎలా అర్థమయిందో!?

అది ఆ జీవి జీవలక్షణమని అర్థమయింది.

సాహిత్యంలేని సాహిత్యసేవ, అది అనువాద సేవైనా సరే నిరర్థకమూ, నిష్ప్రయోజనమూ అని అర్థమయింది.

మెల్లమెల్లగా ఒళ్లంతా, మనసంతా, వెచ్చవెచ్చగా పాకిన హాయి. మెదడులో ఆవహించిన హర్షోల్లాస చైతన్యం.

కళ్లల్లో వెలిగిన, వెదజల్లిన వెలుగులు.

నా రచనలనాహ్వానించే, అర్థం చేసుకునే, ఆస్వాదించే, అనువదించే సహృదయులుంటారు!

కావలసింది కాస్త ఓరిమి.

మిక్కని ప్రేమగా దగ్గరికి తీసుకున్నాను. ❀



శ్రీ అట్లూరి & జలపతి

# చంద్రబోస్.... నేడు తెలుగుపాటకి బాస్

సముద్రాల, పింగళి, దేవులపల్లి కృష్ణశాస్త్రి, శ్రీశ్రీ, ఆత్రేయ, ఆరుద్ర, సినారె, దాశరథి, మల్లాది రామకృష్ణ శాస్త్రి, వేటూరి, సిరివెన్నెల సీతారామశాస్త్రి... వీరంతా తెలుగు సినిమా పాటకు కావ్యగౌరవం తెచ్చిన మహాకవులు. అందరూ ఉద్దండులే. ఎవరి కంట్రిబ్యూషన్ ని తక్కువ అంచనా వెయ్యలేం. వీరితో పాటు సుద్దాల అశోక్ తేజ, భువనచంద్ర, వెన్నెలకంటి, చంద్రబోస్, రామజోగయ్య శాస్త్రి, భాస్కరభట్ల... ఇలా నేటి తరం కవులు కూడా తెలుగు సినిమా పాటలలో గొప్ప కవిత్వాన్ని ప్రదర్శించారు.

ఇంతమంది గొప్ప కవులు వేలకొద్దీ పాటలు రాసినా తెలుగు సినిమా పాటకు జాతీయ అవార్డులు దక్కిన సందర్భాలు చాలా తక్కువ. ఇంకా చెప్పాలంటే తెలుగు సినిమా పాటల సాహిత్యం గొప్పది. కానీ వచ్చిన గుర్తింపు చిన్నది. ఎన్నో గొప్ప పాటలు అవార్డులను మిస్ అయ్యాయి. ఇప్పటివరకు తెలుగు సినిమాలకు జాతీయ అవార్డులు దక్కిన సందర్భాలు మూడంటే మూడు.

అల్లూరి సీతారామరాజు సినిమాలోని 'తెలుగు వీర లేవరా...' పాటతో మొదటిసారి తెలుగు పాటకి జాతీయ అవార్డు దక్కింది. మహాకవి శ్రీశ్రీ ఆ పాటని రచించారు. ఇక, మరో సినీ మహాకవి వేటూరి రాసిన 'రాలిపోయే పువ్వా నీకు రాగాలెందుకే...' పాటకి రెండోసారి జాతీయ అవార్డు వచ్చింది. మూడోసారి, 'నేను సైతం...' అంటూ ఠాగూర్ సినిమాకి సుద్దాల అశోక్ తేజ రాసిన పాటతో జాతీయ అవార్డు వరించింది తెలుగు సినిమాకి.

ఇంతమంది గొప్ప కవులు వేల పాటలు రాస్తే తెలుగు సినిమాకి వచ్చిన జాతీయ అవార్డులు మూడు. అందుకే, ఉత్తమ పాటల రచయితగా ఎప్పటికైనా అవార్డు పొందాలనేది తన లక్ష్యమని చాలా కాలంగా చెప్తూ వస్తున్నారు నేటి తరం పాటల దిగ్గజం చంద్రబోస్. అయితే, ఆయనకి, 'జాతీయ' స్థాయిలో రాకున్నా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చింది ఇప్పుడు. ఏకంగా ఆస్కార్ అందుకునే అవకాశం వచ్చింది చంద్రబోస్‌కి.

జాతీయ అవార్డు గొప్పదే. కానీ, దాని కన్నా గొప్ప అవార్డు ఆస్కార్. అది అల్టిమేట్ అచీవ్‌మెంట్. దాన్ని ముద్దాడే క్షణం వచ్చింది చంద్రబోస్‌కి.

ఈ తరం వారికి అత్యంత ఇష్టమైన పాటల రచయిత చంద్రబోస్. ఇంకా చెప్పాలంటే వేటూరి, సిరివెన్నెల సీతారామశాస్త్రి తర్వాత జనంలోకి చొచ్చుకుపోయిన లిరిసిస్ట్ ఆయనే. ఇది బోస్ రాసిన పాట అని ఇట్టే చెప్పేగలిగేవారు ఎందరో. ఎవరి పాటలను ఎక్కువగా ఇష్టపడుతారు అని ఆ మధ్య ఒక సర్వే నిర్వహిస్తే యువతీయువకులు అందరూ చంద్రబోస్‌కే ఓటేశారు. అది చంద్రబోస్ పాపులారిటీ.

వరంగల్ జిల్లాలోని ఒక మారుమూల గ్రామం...

చల్లగారిగ. సినిమా రంగం గురించి ఏ మాత్రం అవగాహన లేని ఊరు. అలాంటి ఊరులో ఒక సామాన్య రైతు కుటుంబంలో పుట్టారు చంద్రబోస్. ఆయన తల్లితండ్రులు పెద్దగా చదువుకోలేదు. సాహిత్యం వాసనే లేదు. అలాంటి నేపథ్యం ఉన్న చంద్రబోస్ నేడు పాటకి మారుపేరుగా మారడం అంటే నిజంగా గొప్ప విషయం.

అయితే సినిమా పాటల రచయిత కావాలని ఆయన ఎప్పుడూ కల కనలేదు. ఆయనకి పాటలు పాడడం అంటే ఇష్టం. గాయకుడిగా పేరు తెచ్చుకోవాలనుకున్నారు. ఊళ్లో ప్రతి ఫంక్షన్‌లో, ప్రతి స్టేజి మీదా, నవరాత్రి ఉత్సవాలలో ఆయన పాడుతుండేవారు. ఎక్కడ పాడినా అభినందనలే. ఇక గాయకుడిగా తన జీవితాన్ని తీర్చిదిద్దుకోవాలనే సంకల్పం వచ్చింది. ఇంజనీరింగ్‌లో సీట్ రావడంతో కాలేజీలో పాటలు పాడడం మొదలైంది. చప్పట్లు, అభినందనలు అక్కడా దక్కాయి. దాంతో, గాయకుడిగా తనకు మంచి భవిష్యత్ ఉంటుందనే నమ్మకంతో ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్‌లో ఆల్ ఇండియా రేడియో, దూరదర్శన్‌లలో అవకాశాల కోసం ప్రయత్నాలు చేశారు. కానీ, అక్కడా ఎదురు దెబ్బలు తగిలాయి. గాయకుడిగా పనికిరావనే మాట వినపడింది అక్కడ.

శ్రీనాథ్ అనే ఆయన మిత్రుడు చెప్పిన మాట, చూపిన బాట చంద్రబోస్ జీవితాన్ని మలుపు తిప్పింది. "పాటగాడిగా నీకు గుర్తింపు రావాలంటే మంచి సంగీతవాయిద్యాలతో రికార్డింగ్ చేయించి అందరికీ వినిపించాలి. మామూలుగా పాడితే నిన్ను పట్టించుకోరు. పైగా ఇదంతా వ్యయప్రయాసలతో కూడిన పని. ఖర్చు లేని పని, నీకు బాగా వచ్చే పని ఒకటి ఉంది. అదే పాటలు రాయడం. అది ప్రయత్నించు," అని శ్రీనాథ్ చెప్పిన మాటతో రచయితగా ప్రయత్నాలు మొదలుపెట్టారు.

1993లో ఇంజనీరింగ్ చివరి సంవత్సరంలోనే



**ఆస్కార్‌కి నామినేట్ అయిన పాటలో**
**చంద్రబోస్ కలం కర్రసాము విన్యాసాలు చేసింది.**



పొలం గట్టు దుమ్ములోన
పోట్ల గిత్త దూకినట్టు
పోలేరమ్మ జాతరలో
పోతరాజు ఊగినట్టు

కిర్రు సెప్పులేసుకుని
కర్రసాము సేసినట్టు
మర్రిసెట్టు నీడలోన
కుర్రగుంపు కూడినట్టు
ఎర్రజొన్న రొట్టెలోన
మిరప తొక్కు కలిపినట్టు

నా పాట సూడు - నా పాట సూడు
నా పాట సూడు - నాటు నాటు నాటు
నాటు నాటు నాటు వీర నాటు
నాటు నాటు నాటు
నాటు నాటు నాటు ఊర నాటు

నాటు నాటు నాటు
పచ్చి మిరపలాగ పిచ్చ నాటు
నాటు నాటు నాటు
విచ్చు కత్తిలాగ వెర్రి నాటు

గుండెలదిరిపోయేలా
డండనకర మోగినట్టు
సెవులు సిల్లు పడేలా
కీసు పిట్ట కూసినట్టు
ఏలు సిటికెలేసేలా
యవ్వారం సాగినట్టు
కాలు సిందు తొక్కేలా
దుమారం రేగినట్టు
ఒల్లు సెమటపట్టేలా
వీరంగం సేసినట్టు ॥నా పాట॥

భూమి దద్దరిల్లేలా
వొంటిలోని రగతమంతా రంకెలేసి ఎగిరేలా
ఏసేయరో యకాయకి
నాటు నాటు నాటో
దుమ్ము దుమ్ము దులిపేలా
లోపలున్న పానమంతా
దుముకు దుముకులాడేలా
దూకేయరో సరాసరి
నాటు నాటు నాటో

కలం పట్టి, ఫిలిం స్టూడియోల బాట పట్టారు. శ్రీనాథ్ దర్శకుడు ముప్పలనేని శివకి పరిచయం చేశారు. ఆయనకి తాను రాసుకున్న పది పాటలను పాడి వినిపించడంతో ఆయన ముగ్ధుడై ఆనాటి అగ్ర నిర్మాత రామానాయుడికి పరిచయం చేశారు. ఆయన తాను నిర్మిస్తున్న తాజ్‌మహల్ చిత్రంలో పాట రాసే అవకాశం ఇచ్చారు. ముప్పలనేని శివ దర్శకత్వంలో ఎం.ఎం.శ్రీలేఖ స్వరపరిచిన 'మంచుకొండల్లోన చంద్రమా...' అనే పాటతో ఆయన రంగప్రవేశం జరిగింది.

ఆ పాట బాగా పాపులర్ కావడంతో రామానాయుడు తమ సంస్థ నిర్మించిన ధర్మచక్రం సినిమాలో మరో పాట ఇచ్చారు. ఆ తర్వాత క్రమంగా అవకాశాలు వచ్చాయి. వేగంగా పాటలు రాసే ఆయన ప్రతిభ దర్శక, నిర్మాతలకు నచ్చడంతో తక్కువకాలం లోనే చంద్రబోస్ పాటల రచయితగా స్థిరపడ్డారు. ఆయన ప్రతిభని దర్శకేంద్రుడు కె.రాఘవేంద్రరావు గుర్తించడంతో చంద్రబోస్ జీవితం మలుపు తిరిగింది. రాఘవేంద్రరావు, ఎం.ఎం.కీరవాణి, చంద్రబోస్ కలయికలో వచ్చిన పాటలన్నీ పాపులర్ అయ్యాయి. కీరవాణి, చంద్రబోస్ కాంబినేషన్ సూపర్ హిట్ కాంబినేషన్ అయింది

మొదట్లో వేటూరిలా శబ్దసౌందర్యం కోసం ప్రయత్నించారు. తర్వాత సీతారామశాస్త్రిలా భావసాంద్రత ఉండేలా చూసుకున్నారు. వారిని అనుకరించకుండా, 'పెద్దవాళ్లను ఎప్పుడూ నువ్వు శిరస్సు వంచరా' అనే సూత్రంతో వారిని అనుసరిస్తూ తన కంటూ ఒక పంథా ఏర్పరుచుకున్నారు. ఈరోజు ఆయనకి అంటూ ఒక ప్రత్యేకమైన శైలి ఉంది. ఇది చంద్రబోస్ పాట అని గుర్తుపట్టేలా ప్రజాదరణ కూడా వచ్చింది.

మిగతా పాటల రచయితలకు చంద్రబోస్ చాలా విషయాల్లో భిన్నం. ఆయన పాటలు కూడా కమర్షియల్ సూత్రాలను పాటిస్తాయి. కానీ అందులోనూ ఒక ప్రత్యేకత. వ్యక్తిత్వ వికాస ధోరణి ఆయన పాటల్లో ఎక్కువగా ప్రతిఫలిస్తుంది. ఆయన పాటల్లో ఎక్కువగా ఆశావాదం ఉంటుంది. సాధించాలనే కసిని రగిలిస్తాయి ఆయన పదాలు. విజయానికి ఇవే మెట్లు అనిపించేలా ఉంటాయి ఆయన రాసే చరణాలు. ఆయన పాటలు జీవిత సత్యాలు తెలుపుతాయి. జీవితాన్ని తీర్చిదిద్దుకునేలా చేస్తాయి. ఫక్తు హీరో ఇంట్రడక్షన్ పాటల్లోనూ 'చరిత్రలో నీకోసం ఒక పేజీ ఉండాలి' అంటూ ఉత్తేతం రేపుతారు చంద్రబోస్. 'మౌనంగానే ఎదగమని మొక్క నీకు చెప్తుంది' (నా ఆటోగ్రాఫ్ చిత్రం) పాటలో ప్రతి వ్యాక్యం ఒక్కో వ్యక్తిత్వ వికాస పాఠం అంటే అతిశయోక్తి కాదు. కష్టాలకు కుంగిపోవద్దు, 'కన్నుల నీటిని కలలు సాగుకు వాడుకోవాల'ని చెప్పే ధైర్యం ఆయన పాట.

హీరోయిజం ఎలివేట్ చేసే పాటలో కూడా 'నీలో నిన్నే చూడు' అని చెప్పడం చంద్రబోస్ శైలి. 'మనుషుల్లో మంచోడేవారో ముంచేదెవరో మనసెట్టి చూడాలంతే... ఈ మట్టిలోని వజ్రం చూడు... బొగ్గులోని అగ్గిని చూడు ... అన్నిటికన్నా నీలోని నిన్నే చూడు...' అని రాస్తూ లోకం తీరు, 'ఇంతే ఇంతింతే ఇంతే ఇంతింతే ఆలోచిస్తే అంతా ఇంతింతే,' అని తీర్పు ఇచ్చేస్తారు బోస్.

'పెదవే పలికిన మాటల్లోన తీయని మాట అమ్మ కదిలే దేవత అమ్మ కంటికి వెలుగు అమ్మ...' అంటూ అమ్మపై కమ్మని పాట అయినా, 'చల్లగా హరివిల్లుగా నూరేళ్లిలా ఉండాలని ఈ తల్లి ప్రేమ పలికే... లాలి



లాలిజో,' అని అమ్మ పాడే జోల పాటైనా చంద్రబోస్ కలం ఎన్నో మమతలు పంచుతుంది.

'ఎంత సక్కగా ఉన్నవే' అంటూ చెలి అందం వర్ణించడంలోనూ 'ఏరు సెనగ కోసం మట్టిని తవ్వితే తగిలిన లంకెబిందలా' వున్నావు అని పల్లెటూరువారి వ్యవహారికంలో చెప్పగల విద్వత్తు ఉంది ఆయనకు. 'నీ కోకను సీతాకోక... నీ పలుకును చిలకల మూక... నీ చూపును చంద్రలేఖ... నీ పొంగును ఏరువాక... బదులు ఇమ్మంటూ బతిమాలాయి...ఇవ్వొద్దు ఇవ్వొద్దు అసలివ్వద్దు' అని చెలి అందాన్ని ఇలా వర్ణించే గడుసుదనం కూడా కనిపిస్తుంది ఆయనలో.

రొమాంటిక్ పాటలో ప్రియురాలిని శత్రువుతో పోల్చి మెప్పించడం కూడా ఆయనకే చెల్లింది. 'అల్లేసి నను గిల్లేసి తెగ నవ్వినావె సుగుణాల రాక్షసి శత్రువంటి ప్రేయసి... పట్టేసి కనికట్టేసి దడ పెంచినావె దయ లేని ఊర్వశి దేవతంటి రూపసి...' అనే పదాలు ఆయనవే.

పుష్ప సినిమాలో ఒక సందర్భంలో ఆయన రాసిన లిరిక్స్ గమనించండి: 'వెలుతురు తింటది ఆకు... ఆకును తింటది మేక... మేకను తింటది పులి... ఇది కదరా ఆకలి.' ఇంతకన్నా సింపుల్‌గా ప్రకృతి నియమాన్ని ఎవరు చెప్పగలరు?

తెలుగుభాష తీయదనం కూడా ఆయన పాటల్లోనే చూస్తాం. మాతృభాషని విస్మరించొద్దు అని చెప్తూ ఆయన రాసిన 'పరభాషా జ్ఞానాన్ని సంపాదించు... కానీ నీ భాషల్లోనే నీవు సంభాషించు' లైన్లు తప్పకుండా పాటించదగ్గవే.

ఆడవాళ్ల చీరలోని గొప్పతనం తెలుసుకోవడానికి మళ్లీ ఆయన రాసిన పాటే మనకి అవసరం పడుతుంది. 'మన భారతీయ సంస్కృతిని సగర్వంగా చాటేది, మన జాతీయ జెండాకు సమానంగా నిలిచేది చీర' అని అయన ఒక పాటలో తీర్మానించారు. భక్తి పాటల్లోనూ తన విలక్షణత చూపారు చంద్రబోస్. 'సాయి అంటే తల్లి' అనే పాటలో సాయిబాబని అటు తల్లిగా, ఇటు తండ్రిగా పోల్చారు.

ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఎన్నెన్నో ప్రయోగాలు, చమక్కులు కనిపిస్తాయి. ఈ మూడు దశాబ్దాల్లో ఆయన దాదాపు 3 వేల పాటలు రాశారు. నేడు ఆస్కార్ వరకు వచ్చింది ఆయన పాట, మన తెలుగు పాట.

వేటూరి, సిరివెన్నెల సీతారామస్త్రి వంటి లెజెండ్స్ పరమపదించారు. ఇప్పుడు తెలుగు సినిమా సాహితీవనంలో అత్యంత సీనియర్ బోస్. ఇప్పుడు ఆయన ఓ లెజెండ్. ఆస్కార్ అవార్డు కూడా దక్కితే ఆ అరుదైన ఘనత పొందిన మొదటి దక్షిణాది రచయితగా ఆయన గుర్తింపు పొందుతారు. అందుకే నేడు తెలుగు సినిమా పాటకి చంద్రబోస్ బాస్. ❁



www.digitaltimes.co

# What's Next For You?



**Leverage Our Digital Marketing Expertise for Your Business Evolution With The times**

- Content Marketing
- Position 0 & Next Gen SEO
- Lead Gen to Door Knocks
- E-commerce Multiplication

Google Partner | facebook for business | Microsoft Gold Partner | DIGITAL TIMES

Encinitas, USA; Hyderabad & Bangalore, India | hello@digitaltimes.co
**+91 98480 16666 +1 424-253-0800**

# WE ARE LOOKING

## for FRANCHISEE PARTNERS

CURIE LEARNING

*learning with the leader ...*



Curie Learning is a leading provider of customized after school learning programs for students Pre-K through high school.

**Our Programs:**

- K to Grade 7 Advanced Math & English program
- Specialized coaching for Magnet / Gifted and Talented School Entrance
- SAT / PSAT / ACT Specialized Coaching
- Creative English Writing
- Competitive Math Coaching
- S T E M Programs and other Academic Camps

### OTHER LOCATIONS

| | |
|---|---|
| **Gainesville - VA** | gainesville.va@curielearning.com |
| **Ellicott City - MD** | ellicottcity.md@curielearning.com |
| **German Town - MD** | germantown.md@curielearning.com |
| **Edison - NJ** | edison.nj@curielearning.com |
| **Exton - PA** | exton.pa@curielearning.com |
| **Cumming - GA** | curie.atlanta@gmail.com |
| **Frisco - TX** | frisco.tx@curielearning.com |
| **Troy - MI** | troy.mi@curielearning.com |
| **Plymouth - MN** | plymouth.mn@curielearning.com |
| **Richmond - VA** | richmond.va@curielearning.com |
| **Apex - NC** | apexcurie@gmail.com |
| **Sunnyvale - CA** | sunnyvale.ca@curielearning.com |

**To know more about franchisee opportunity write to :**

**rao@curielearing.com**

**or call on**

**703 582 0436 or 703 762 6120**

**Corporate Centers**

HERNDON.VA : herndon.va@curielearning.com
SOUTHRIDING.VA : southriding.va@curielearning.com
ASHBURN.VA : ashburn.va@curielearning.com

www.curielearning.com

**One stop solution for your child's academic needs...**